


బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ఆరూరి రమేష్

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd




రెండు నూతన కోర్టులను ప్రారంభించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 78 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- ఆదివారం 17 మార్చి 2024



- ఇప్పుడు కాంగ్రెస్ వంతు వచ్చింది మరోమారు గెలుపు బిజెపిదే
- ఎన్నికల ప్రకటనకు ముందే ఫలితం తేలిపోయింది
- అత్యధిక సీట్లతో బిజెపిని బలపర్చండి
- ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసి చూపాం
- నాగర్‌కర్నూలు సభలో ప్రధాని మోడీ

# పదేళ్లుగా తెలంగాణను దోచుకున్న కెసిఆర్

**నాగర్‌కర్నూల్,మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్రంలో వరుసగా మూడోసారి బిజెపి గెలవాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే బిజెపి గెలుపు ఖాయమైందని అన్నారు. దేశంలో మరోమారు మోడీని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. నాగర్‌కర్నూల్‌లో జరిగిన బీజేపీ విజయ సంకల్ప బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. నాగర్‌కర్నూల్ లో నిర్వహించిన పార్టీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. భారాస పట్ల ప్రజలు తమ కోపాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో చూపారని చెప్పారు. పదేళ్లుగా తెలంగాణ ప్రజల కలలను భారాస, కాంగ్రెస్ చిదిమేశాయన్నారు. ఇన్నేళ్లు భారాస అవినీతికి పాల్పడితే ఇప్పుడు తమ వంతు వచ్చిందని కాంగ్రెస్ భావిస్తోంది. భారాస, కాంగ్రెస్ అనే రెండు విసుర్రాళ్ల మధ్య తెలంగాణ నలిగిపోయిందన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కాంగ్రెస్‌కు ఈ ఐదేళ్లు చాలని ప్రధాని దుయ్యబట్టారు. భాజపాను గెలిపించండి.. మీ ఆకాంక్షలను నేరవేరుస్తాం. మీ అభివృద్ధి కోసం నేను రాత్రి, పగలూ పనిచేస్తాను. నిన్న మల్కాజిగిరిలో ప్రజలు వీధుల్లో బారులు వివరాలు 2లో

# దేశంలో మోగిన ఎన్నికల నగారా

- 7దశల్లో పార్లమెంట్ ఎన్నికలు
- పార్లమెంట్‌తో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికలు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- మే 13న ఎపి, తెలంగాణ ఎన్నికలు
- అదేరోజు కంటోన్మెంట్ ఉప ఎన్నిక
- ఏప్రిల్ 19న తొలిదశ ఎన్నికల పోలింగ్
- ఏప్రిల్ 26న రెండో దశ ఎన్నికల పోలింగ్
- మే 7న మూడో దశ ఎన్నిలక పోలింగ్
- మే 13న నాలుగో దశ ఎన్నికల పోలింగ్
- మే 20న ఐదో దశ ఎన్నికల పోలింగ్
- మే 25న ఆరోదశ ఎన్నికల పోలింగ్
- జూన్ 1న ఏడోదశ ఎన్నికల పోలింగ్
- జూన్ 4న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్
- అదేరోజు ఫలితాల ప్రకటన
- దేశంలో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు




**న్యూఢిల్లీ,మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో సార్వత్రిక ఎన్నికల నాగారా మోగింది. పార్లమెట్ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఏడుదశల్లో పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించబోతున్నారు. ఎన్నికల కోడ్ వెంటనే అమల్లోకి వచ్చింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకేరోజు ఎన్నికలు జరుగనున్నాయి. శనివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. లోక్‌సభతోపాటే నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్‌లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించారు. లోక్‌సభకు మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలిదశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న నిర్వహించనున్నారు. రెండో దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 26న, మూడో దశ ఎన్నిలక పోలింగ్ మే 7న, నాలుగో దశ ఎన్నికల పోలింగ్ మే 13న, ఐదో దశ ఎన్నికల పోలింగ్ మే 20న, ఆరోదశ ఎన్నికల పోలింగ్ మే 25న, ఏడోదశ ఎన్నికల పోలింగ్ జూన్ 1న జరుగనున్నాయి. జూన్ 4న లోక్‌సభ ఎన్నికలతోపాటే వివిధ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే దశలో, ఒడిశాకు రెండు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు వివరాలు 2లో




# రానున్న పార్లమెంట్ ఎన్నికలు రెఫరెండమే

- వంద రోజుల పాలనే ఇందుకు నిదర్శనం
- ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు చేసాం
- ప్రజలిచ్చిన తీర్పుతో ముందకు సాగుతున్నాం
- తమది ప్రజాప్రభుత్వం అని నిరూపించాం
- తమను టచ్ చేస్తే బిఆర్ఎస్‌లో మిగిలేది ముగ్గురే
- కవిత అరెస్ట్ అంతా మోడీ, కెసిఆర్ డ్రామాలు
- పార్లమెంట్ ఎన్నికల ముందు కొత్త నాటకం
- వందరోజుల పాలనపై సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** 'మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి' అనే నినాదంతో ప్రజల వద్దకు వెళ్లామని.. ప్రస్తుతం తాము ప్రజల్లోనే ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు తమ వందరోజుల పాలనకు రెఫరెండం అన్నారు. అలాగే కవిత విషయంలో మోడీ, కెసిఆర్ గ్రామాలు ఆడి రక్తి కట్టిస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వాన్ని టచ్ చేస్తే బిఆర్ఎస్‌లో మిగిలేది ముగ్గురే అని కూడా హెచ్చరించారు. ప్రజాపాలనకు వంద రోజులు పూర్తికానున్న నేపథ్యంలో మంత్రులతో కలిసి సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడారు. గత పదేళ్ల పాలనలో వంద సంవత్సరాలకు సరిపడా కేసీఆర్ ప్రభుత్వం విధ్వంసం చేసింది. రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి దింపిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గతంలో సీఎం దర్శనమే భాగ్యం అన్నట్లు ఉండేది. మా వంద రోజుల పాలన సంపూర్ణ సంతృప్తినిచ్చింది. అధికారం చేపట్టిన 24 గంటల్లోనే తొలి హామీ అమలు చేశాం. మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల పథకాన్ని ప్రారంభించాం. 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చి చరిత్ర సృష్టించాం అన్నారు. గత భారాస ప్రభుత్వం టీఎస్‌పీఎస్సీని అవినీతికి అడ్డాగా మార్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రక్షాళన చేపట్టాం. ఉచిత విద్యుత్ హామీ అమలులో భాగంగా 38 లక్షల జీరో బిల్లులు అందజేశాం. ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు లక్ష్యంగా పనిచేశాం. పన్ను ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరించి.. ఆదాయాన్ని స్థిరీకరించాం అని అన్నారు. ఈ సందర్భంగా కవిత అరెస్టు విషయంపై సీఎం స్పందించారు. కవిత అరెస్టును కేసీఆర్ ఖండించలేదు. ఆయన మౌనాన్ని ఏవిధంగా అర్థం చేసుకోవాలి. ఆమె అరెస్టుపై కేసీఆర్, నరేంద్ర మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు. దాని వెనక వ్యూహం ఏంటి? గతంలో ఈడీ వచ్చాక మోదీ వచ్చేవారు.. కానీ నిన్న మాత్రం మోదీ, ఈడీ కలిసే వచ్చారు. కేసీఆర్ కుటుంబం, భాజపా మద్యం కుంభకోణాన్ని నిరంతర ధారావాహికలా నడిపించారు. వివరాలు 2లో

# తెలంగాణ రాజకీయాల్లో మరో సంచలనం

- బిఎస్పీకి రాజీనామా చేసిన అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్
- కొత్త మార్గంలో పయనించాల్సిన సమయం వచ్చిందని వెల్లడి
- వెనువెంటనే బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌తో భేటీ



**హైదరాబాద్,మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాజకీయాల్లో మరో సంచలనం చోటుచేసుకుంది. బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆ పార్టీని వీడారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. కొత్త మార్గంలో ప్రయాణించాల్సిన సమయం వచ్చిందని, పార్టీని వీడటం తప్ప మరో అవకాశం లేకుండాపోయిందని పేర్కొన్నారు. భారాస–బీఎస్పీ పొత్తు ఒప్పందంలో భాగంగా ఆయన నాగర్ కర్నూలు నుంచి పోటీ చేస్తారని ప్రకటించారు. అయితే అనూహ్యంగా బిఎస్పీని వీడడం సంచలనం కలిగించింది. ఎన్ని ఒడుదొడుకులు వచ్చినా ముందుకు సాగాల్సిందే. ఇదే నేను నమ్మిన వివరాలు 2లో

# లిక్కర్ స్కామ్‌లో కవితకు మరో షాక్

- భరత్ అనిల్, పిఆర్వోలకు ఇడి నోటీసులు



**న్యూఢిల్లీ,మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు అన్నీ ఎదురు దెబ్బలే తగులుతున్నాయి! శుక్రవారం నాడు సోదాలు అని చెప్పి ఈడీ, ఐటీ రంగంలోకి దిగడం.. సడన్‌గా అరెస్ట్ చేయడం.. రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా ఈడీ కస్టడీకి ఇవ్వడం.. ఈ వరుస షాకులతో సతమతమవుతున్న కవితకు ఇడి మరో ట్విస్ట్ ఇచ్చింది. కవిత భర్త అనిల్ , కవిత పీఆర్వో రాజేష్‌తో సహా మరో ముగ్గురికి ఈడీ నోటీసులు జారీ చేసింది. సోమవారం నాడు వీరంతా విచారణకు హాజరు కావాల్సిందేనని నోటీసుల్లో ఈడీ ఆదేశించింది. ఇప్పటికే ఈ ఐదుగురికి సంబంధించిన ఫోన్లను ఈడీ అధికారులు సీజ్ చేశారు. విచారణకు వెళ్తే పరిస్థితేంటి..? అని నోటీసులు అందుకున్న కవిత భర్త కంగారు పడుతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే కస్టడీ రిపోర్టులో.. లిక్కర్ స్కామ్‌లో ప్రధాన సూత్రధారుల్లో కవిత ఒకరని.. స్కామ్‌లో కవిత కుట్రదారు, లబ్దిదారు అని ఈడీ తేల్చేసింది. దీంతో ఈ పరిస్థితుల్లో కవిత భర్త విచారణకు వెళ్తే ఎలా ఉంటుంది..? అని న్యాయ నిపుణులతో చర్చించే పనిలో ఉన్నారట. ఇప్పటికే ఫోన్లు సీజ్ చేసిన ఈడీ కీలక సమాచారమే సేకరించి ఉందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు.. ఢిల్లీ వేదికగా చెల్లి కోసం న్యాయ పోరాటం చేసేందుకు మాజీ మంత్రి కేటీఆర్ సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం అనిల్ కూడా ఢిల్లీలోనే ఉన్నారు. ఈ టైమ్‌లోనే ఇలా కవిత భర్తకు నోటీసులు రావడంతో గులాబీ పార్టీలో గుబులు మొదలైంది. అనిల్‌ను వరుసగా రెండ్రోజులపాటు ఈడీ అధికారులు విచారణ చేస్తారని.. అరెస్ట్ కూడా చేసే అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రచారం గట్టిగానే జరుగుతోంది.

# సీఏఏకు వ్యతిరేకంగా సుప్రీంను ఆశ్రయించిన అసదుద్దీన్ ఒవైసీ



**హైదరాబాద్,మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** పౌరసత్వ సవరణ చట్టంకి వ్యతిరేకంగా ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సవరించిన చట్టం రాజ్యాంగ ప్రాథమిక స్ఫూర్తికి విరుద్ధమని ఆయన తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇది ఆర్టికల్ 14, 25 మరియు 21లను ఉల్లంఘిస్తుంది కాబట్టి విచారణ జరిగే వరకు ఈ చట్టం అమలును నిలిపివేయాలి అని అసదుద్దీన్ కోరారు. కాగా, భారతదేశంలో పౌరసత్వ సవరణ చట్టం 2019 అమలు తర్వాత ప్రారంభమైన నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ విషయంపై మరోసారి భారతీయ జనతా పార్టీపై అసదుద్దీన్ ఒవైసీ విరుచుకుపడ్డారు. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్–బంగ్లాదేశ్ నుంచి వచ్చే ప్రజలందరినీ ప్రభుత్వం ఒకే కోణంలో చూడాలి.. మతం ఆధారంగా పౌరసత్వం ఇవ్వకూడదు అంటూ ఒవైసీ పేర్కొన్నారు. సీఏఏ వల్ల దేశంలో విభజన జరుగుతుందని ఆరోపించారు. ముస్లింలను రెండవ తరగతి పౌరులుగా చేయాలనుకునే గాడ్సే ఆలోచనపై ఆధారపడి ఉందన్నారు. పౌరసత్వం అనేది మతం లేదా జాతీయతపై ఆధారపడి ఉండకూడదు.. ఐదేళ్లుగా ఈ నిబంధనలను ఎందుకు పెండింగ్‌లో ఉంచారో.. ఇప్పుడు ఎందుకు అమలు చేస్తున్నారో ప్రభుత్వం వివరించాలి? అని డిమాండ్ చేశారు. ఎన్‌పీఆర్, ఎన్ఆర్‌సీతో పాటు సీఏఏ ఉద్దేశం కేవలం ముస్లింలను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం వల్ల ఇతర ప్రయోజనం లేదని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు.

# పదేళ్లుగా తెలంగాణను దోచుకున్న కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

తీరి మద్దతు తెలిపారు. మా పార్టీ ఎంపీలను భారీ సంఖ్యలో గెలిపిస్తే అప్పుడు కాంగ్రెస్ ఆటలు సాగవన్నారు. కాంగ్రెస్ ఆ పార్టీ 'గరీబీ హఠావో" అని దశాబ్దాల క్రితమే నినాదం ఇచ్చింది. కానీ పేదరికం పోయిందా? కాంగ్రెస్ పాలన అంతా మోసం, దోపిడీ మాత్రమే. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగానే చూసింది. భాజపాకు పూర్తి మెజారిటీ ఇచ్చిన తర్వాతే దేశంలో మార్పు మొదలైందిని మోడీ గుర్తు చేశారు. . మార్పునకు గ్యారంటీ.. మోదీ గ్యారంటీ మాత్రమే. నేను నా కోసం.. ఒక్కరోజు కూడా వినియోగించుకోలేదు. రేయింబవళ్లు 140 కోట్ల ప్రజల కోసమే పని చేస్తున్నాను. ఆర్టికల్ 370, అయోధ్య రామాలయం నిర్మాణం ఇందుకు కొన్ని ఉదాహరణలు అని మోదీ తెలిపారు. తెలంగాణలో ప్రజల కోసం కోటి బ్యాంకు ఖాతాలు తెరిచాం. కోటిన్నర మందికి బీమా కల్పించాం. 67 లక్షల మందికి ముద్రా రుణాలు అందించాం. 80 లక్షల మంది ఆయుష్మాన్ పథకం కింద లబ్ది పొందారు. భాజపా పాలనలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, రైతులకే ఎక్కువ మేలు జరిగిందని మోడీ గుర్తు చేశారు. కాంగ్రెస్ సామాజిక న్యాయం పేరుతో రాజకీయంగా పబ్బం గడుపుతోంది. గిరిజన మహిళ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడించేందుకు ఆ పార్టీ ప్రయత్నించింది. యాదాద్రిలో చిన్నపీట వేసి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కూడా అవమానించింది. దళిత బంధు పేరిట కేసీఆర్ మోసం చేశారు. దళితుడినే తెలంగాణకు తొలి సీఎం చేస్తామని మాట తప్పారు. కొత్త రాజ్యాంగం అవసరమంటూ అంబేడ్కర్‌ను అవమానించారు అని మోదీ విమర్శించారు. తెలంగాణను మన దేశంలో 'గేట్‌వే ఆఫ్ సౌత్'గా పిలుస్తారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కానీ అలాంటి రాష్ట్రాన్ని దశాబ్దాలుగా అబద్దాలు, దోపిడీల పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దోచుకున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ తెలంగాణను ఎప్పటికీ అభివృద్ధి చేయలేదని ప్రధాని మోదీ ఈ సందర్భంగా అన్నారు. దేశంలో పేదరిక నిర్మూలన నినాదాన్ని కాంగ్రెస్ దశాబ్దాలుగా ఇచ్చింది కానీ పేదల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంది కానీ, ఈ ప్రజల పరిస్థితులు బాగుపడ్డాయా అని అడిగారు. మోదీకి పూర్తి మెజారిటీ ఇచ్చి సేవ చేసే అవకాశం ఇచ్చినప్పుడే దేశంలో మార్పు వచ్చిందని ఈ సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు. బీజేపీ మెజారిటీ సీట్లు గెలిస్తే కాంగ్రెస్ కు వణుకువస్తుందని విమర్శించారు. రెండు పార్టీలు తెలంగాణను ధ్వంసం చేశాయని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే అని కాంగ్రెస్ పార్టీ 2జీ స్కాం చేస్తే పాల్పడితే బీఆర్ఎస్ ఇరిగేషన్, భూ దందాలు చేసిందన్నారు. తెలంగాణలోను కమలం వికసించాలని మోదీ కోరారు. 10 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని చెప్పారు. తమ పార్టీ ప్రకటించిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డికె అరుణ, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేశారు.

# దేశంలో మోగిన ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభ తొలి దశ ఎన్నికలతోపాటు ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. ఆంధప్రదేశ్ అసెంబ్లీకి కూడా లోక్‌సభ నాలుగో దశ ఎన్నికలతోపాటు మే 13న ఒకే దశలో పోలింగ్ నిర్వహిం చనున్నారు. ఒడిశా రాష్ట్ర అసెంబ్లీకి లోక్‌సభ నాలుగు, ఐదు, ఆరు, ఏడు దశల ఎన్నికలతోపాటు నాలుగు దశల్లో మే 13న, మే 20న, మే 25, జూన్ 1న పోలింగ్ జరుగనుంది. ఇక కేవలం లోక్‌సభ ఎన్నికల పోలింగ్ విషయానికి వస్తే.. అరుణాచల్ ప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, చండీఘర్, డామన్ డయ్యూ, ఢిల్లీ, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, కేరళ, లక్షద్వీప్, లడఖ్, మిజోరం, మేఘలాయ, నాగలాండ్, పుదుచ్చేరి, సిక్కిం, తమిళనాడు, పంజాబ్, తెలంగాణ, ఉత్తరాఖండ్లలో సింగిల్ ఫేజ్‌లో పోలింగ్ నిర్వహించనున్నారు. అదేవిధంగా కర్ణాటక, రాజస్థాన్, త్రిపుర, మణిపూర్‌లలో రెండు దశల్లో.. ఛత్తీస్‌గఢ్, అసోం రాష్ట్రాల్లో మూడు దశల్లో.. ఒడిశా, మధ్యప్రదేశ్, జార్ఖండ్‌లలో ఐదు దశల్లో.. మహారాష్ట్ర, జమ్ముకశ్మీర్‌లలో ఆరు దశల్లో, ఉత్తరప్రదేశ్, బీహార్, వెస్ట్ బెంగాల్లో ఏడు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. సార్వత్రిక ఎన్నికలతోపాటే తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల్లో మొత్తం 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సీఈసీ రాజీవ్‌కుమార్ చెప్పారు. తెలంగాణ లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అసెంబ్లీ స్థానం ఖాళీ అయ్యింది. మొత్తం 543 లోక్‌సభ స్థానాల్లో 412 జనరల్ స్థానాలు కాగా, 84 ఎస్సీ రిజర్వ్‌డ్, 47 ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు ఉన్నాయని ఆయన చెప్పారు.కాగా, ఈ సాధారణ ఎన్నికల్లో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిం చుకోబోతున్నారని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ చెప్పారు. అందులో కోటీ 82 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 12 లక్షల పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 55 లక్షల ఈవీఎంలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో మొత్తం 1.5 కోట్ల మంది ఉద్యోగులు పాలుపంచుకో నున్నారని చెప్పారు. ఇకపోతే ప్రస్తుతం ఉన్న 17వ లోక్‌సభ కాలపరిమితి వచ్చే జూన్ 16వ తేదీతో ముగియనుంది. దాంతో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికలతో పాటు ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. దాంతో దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని సీఈసీ స్పష్టం చేశారు. జమ్ముకశ్మీర్‌లో ఇంకా ఎన్నికలు జరగాల్సి ఉందని తెలిపారు. దేశ వ్యాప్తంగా మొత్తం 7 దశలలో ఎన్నికలు జరగనుండగా.. ఏపీలో 4వ దశలో అసెంబ్లీకి, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించ నున్నారు. ఏప్రిల్ 18న ఏపీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నామని ఈసీ స్పష్టం చేసింది. అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరించ నున్నారు. ఏప్రిల్ 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం ఉంటుంది. 26వ తేదీన నామినేషన్ల పరిశీలించ నున్నారు. అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణకు ఏప్రిల్ 29 వరకు ఛాన్స్ ఇచ్చారు. మే 13న ఎన్నికలు నిర్వహించి, జూన్ 4వ తేదీన ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. దాదాపు 12 రాష్ట్రాల్లో పురుషుల కన్నా మహిళా ఓటర్ల సంఖ్యే అధికం. దాదాపు కోటిన్నర మంది అధికారులు ఎన్నికల ప్రక్రియలో భాగం కానున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 55 లక్షల ఈవీఎమ్‌లు, 4 లక్షల వాహనాలు సిద్ధం చేస్తామని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతం కన్నా ఎక్కువ వైకల్యం ఉన్నవారికి ఇంటినుంచే ఓటు అవకాశం కల్పించారు. దేశ వ్యాప్తంగా పురుష ఓటర్లు 49.7 కోట్లు ఉండగా, మహిళా ఓటర్లు 47.1 కోట్లు ఉన్నారు. 88.4 లక్షల మంది దివ్యాంగ ఓటర్లు ఉండా, 1.85 కోట్ల మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రతి 1,000 మంది పురుషులకు 948 మంది మహిళా ఓటర్లు ఉన్నారు.మొత్తం ఓటర్లలో 48 వేల మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు.

# రానున్న పార్లమెంట్ ఎన్నికలు రెఫరెండమే

(మొదటి పేజీ తరువాయి)


ఈ అరెస్ట్ భాజపా, భారాస ఆడుతున్న డ్రామాగా రేవంత్ అభివర్ణించారు. ఎన్నికల షెడ్యూల్‌కు ఒక రోజు ముందు జరిగిన ఈ పరిణామాన్ని ఏమని అర్థం చేసుకోవాలి? 12 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని సర్వేలన్నీ చెబుతున్నాయి. మమ్మల్ని దెబ్బతీసేందుకు భాజపా-భారాస చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ అరెస్టు ఎన్నికల స్టంట్. రాష్ట్రానికి మోదీ చేసిందేమీ లేదు. ప్రధానిగా ఆయన చౌకబారు ప్రకటనలు చేయడం సరికాదు. తెలంగాణను అవమానించిన మోదీకి ఇక్కడ ఓట్లు అడిగే అర్హత లేదని రేవంత్ మండిపడ్డారు. అలాగే ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ పై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత విషయంలో తండ్రిగా కేసీఆర్ ఇంకా రియాక్ట్ కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కనీసం పార్టీ సభ్యురాలిగా కూడా కవితను చూడడం లేదన్నారు. మోదీ, కేసీఆర్ డ్రామాలు ఆపాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను దెబ్బకొట్టేందుకు నాటకం ఆడుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. లిక్కర్ స్కాంపై కేసీఆర్ కుటుంబం, బీజేపీ ప్రభుత్వం సీరియల్‌లో మాదిరిగా డ్రామా చేస్తున్నారని అన్నారు. ఇద్దరూ కలిసి వ్యూహాత్మక రాజకీయ ఎత్తుగడ చేస్తున్నారన్నారు. ఈ డ్రామాను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. వందరోజుల్లో ప్రజలు చూపించిన సానుభూతి మరువలేనిదని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని మాట ఇస్తున్నామని మరోసారి స్పష్టం చేశారు. అపరిష్కృ తంగా ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కస్తామన్నారు. 8 లక్షల మంది 500 రూపాయలకే సిలిండర్ కొన్నారని.. 37 లక్షల మందికి జీరో బిల్ ఇచ్చామని తెలిపారు. ఎన్నికల కోడ్ వల్ల కొందరికి జీరో బిల్ ఇవ్వలేకపోయామని చెప్పారు. మార్పు కావాలి కాంగ్రెస్ కావాలి అని ప్రజల్లోకి వెళ్ళామని.. ప్రజలకు ఆరు గ్యారంటీలు ఇచ్చామని వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుండే ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి పెట్టామన్నారు. గత పదేండ్లలో కేసీఆర్ ఆర్థిక వ్యవస్థను దిగజార్చారని విమర్శించారు. గత ప్రభుత్వ చిక్కుముడులు ఒక్కక్కటిగా విప్పుతున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే ప్రభుత్వాన్ని పడగొడతామంటున్న బీఆర్ఎస్ కు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. తాము తలుచు కుంటే బీఆర్ఎస్‌లో ముగ్గురే మిగులుతారని అన్నారు. మమ్మల్ని టచ్ చేస్తే కథ వేరే ఉంటదని..తన పని తనను చేసుకోనివ్వాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలు తమ 100 రోజుల పాలనకు రెఫరెండమని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ వంద రోజుల పాలన సంతృప్తినిచ్చిందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని.. ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేశామన్నారు. మిగిలిన గ్యారంటీలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నెలల్లో 30 వేల ఉద్యోగాలిచ్చామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు పడుతున్నా యని చెప్పారు. టీఎస్పీని ప్రక్షాళన చేశాం.. 30 రోజుల్లో చరిత్ర సృష్టించామన్నారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్ ప్రజల్ని కలవలేదు.. ప్రజాపాలనలో మేం ప్రజల దగ్గరకే పాలన తీసుకెళ్తున్నామని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికోసం మెట్టు దిగిన, రాష్ట్ర సంక్షేమం కోసం అందరితో కలిసి ముందుకెళ్తున్నా. పక్క రాష్ట్రాలతో గిల్లికజ్జాలు పెట్టుకోవడం లేదని తెలిపారు. టీఆర్ఎస్ నకలుగా మారిన టీఎస్‌ను టీజీగా మార్చామన్నారు. రాష్ట్ర కేబినెట్ మంత్రులు రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భాధ్యతగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు.

# హైతీలో క్షీణిస్తున్న శాంతి భద్రతలు

## - నేరస్థుల ఆధీనంలో 90 మంది భారతీయ పౌరులు

**హైతీ,మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** హైతీలో క్షీణిస్తున్న శాంతి భద్రతల దృష్ట్యా కరేబియన్ దేశం 90 మంది పౌరులను స్వదేశాలకు పంపాలని చూస్తోంది. హైతీలో 75 నుంచి 90 మంది భారతీయులు ఉన్నారని, వీరిలో 60 మంది అవసరమైతే భారత్‌కు తిరిగి రావాలని భారత అధికారుల వద్ద పేర్లు నమోదు చేసుకున్నారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. కరేబియన్ దేశం ప్రస్తుతం హైతీ నేరస్తుల ఆధీనంలో ఉంది. హైతీ రాజధాని, ఇతర ప్రాంతాలను క్రిమినల్ ముఠాలు స్వాధీనం చేసుకున్నాయి. హైతీలో చిక్కుకుపోయిన 90 మంది భారతీయ పౌరులు భద్రతా పరిస్థితి క్షీణించిన తర్వాత తరలించడానికి సిద్ధంగా ఉన్నారు. హైతీ ప్రభుత్వ నిర్మాణాలు, సామాజిక వ్యవస్థ పతనం అంచున ఉంది. చిక్కుల్లో పడిన ప్రధాన మంత్రి ఏరియల్ హెన్రీ పదవీ విరమణ చేయడానికి సిద్ధమయ్యారు. ఇంతలో కరేబియన్ కమ్యూనిటీ, కామన్ మార్కెట్ గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు కోసం చర్చలు ప్రారంభించాయి. హైతీలో ఉన్న మదర్ థెరిసా స్థాపించిన కోల్‌కతాకు చెందిన మిషనరీస్ ఆఫ్ ఛారిటీ నుండి 30 మందికి పైగా సన్యాసినులను భారతదేశం సంప్రదించింది. అయితే వారందరూ తిరిగి రావడానికి రెడీగా ఉన్నారా అనేది ఇప్పటికైతే స్పష్టంగా తెలీదు. హైతీలో భారతదేశానికి రాయబార కార్యాలయం లేదు. దేశంలోని పరిస్థితిని డొమినికన్ రిపబ్లిక్ రాజధాని శాంటో డొమింగోలోని ఇండియన్ మిషన్, న్యూ ఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తోంది. హైతీకి కూడా గుర్తింపు పొందిన శాంటో డొమింగోలోని భారత రాయబార కార్యాలయం, హైతీ రాజధాని పోర్ట్-ఓ-ప్రిన్స్.. దేశంలోని ఇతర ప్రాంతాలలోని భారతీయులందరితో సన్నిహితంగా ఉంది. హైతీ రాజకీయ నాయకులు, పార్టీల మధ్య అంతర్గత పోరు కారణంగా పరివర్తన మండలిని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఇబ్బందుల్లో పడింది. %ఖూ% సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ హాజరైన జమైకాలో జరిగిన సమావేశం తర్వాత %జూ=×-జూవీ% రాష్ట్రాల నాయకులు సోమవారం కౌన్సిల్‌ను రూపొందించే ప్రణాళికను వెల్లడించారు. కౌన్సిల్‌ను ఏర్పాటు చేసిన వెంటనే పదవీ విరమణ చేస్తానని హైతీ ప్రధాన మంత్రి హెన్రీ హామీ ఇచ్చారు. ఫిబ్రవరి 29న క్రిమినల్ ముఠాలు హైతీ రాష్ట్ర సంస్థలు, పోలీసు స్టేషన్లు, అంతర్జాతీయ విమానాశ్రయం, రెండు అతిపెద్ద జైళ్లపై దాడి చేసి 4,000 మందికి పైగా ఖైదీలను విడిపించాయి. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు మరణించగా, 15,000 మందికి పైగా నిరాశ్రయులయ్యారు. డొమినికన్ రిపబ్లిక్‌లోని ఇండియన్ ఎంబసీ వెబ్‌సైట్ ప్రకారం, హైతీలోని భారతీయ సంఘంలో దాదాపు 100 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో వైద్యులు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, అనేకమంది మిషనరీలు వంటి నిపుణులు ఉన్నారు.

# గచ్చిబౌలి పరిధిలోని హాస్టల్ నిర్వాహకుడు ఆత్మహత్య



**హైదరాబాద్,మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్)::** గచ్చిబౌలిలో విషాదం నెలకొంది. గచ్చిబౌలి పరిధిలోని ఓ హాస్టల్ నిర్వాహకుడు దుర్గాప్రసాద్ ఆత్మహత్య చేసుకున్నాడు. హాస్టల్ గదిలోకి వెళ్లిన దుర్గా ప్రసాద్.. ఉరేసుకున్నాడు. ఇది గమనించిన హాస్టల్ సిబ్బంది చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనాస్థలిని పరిశీలించిన గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. మృతుడు దుర్గాప్రసాద్‌ది కోనసీమ జిల్లాగా పోలీసులు గుర్తించారు.

# తెలంగాణ రాజకీయాల్లో మరో సంచలనం

(మొదటి పేజీ తరువాయి)

నిజమైన ధర్మం. మా పొత్తు గురించి వార్త బయటకు వచ్చిన వెంటనే భాజపా దాన్ని భగ్నం చేయాలని విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ కుట్రలకు భయపడి నేను నమ్ముకున్న విలువలకు తిలోదకాలు ఇవ్వలేను. నా ప్రస్థానాన్ని ఆపలేను. చివరి వరకు బహుజనవాదాన్ని నా గుండెల్లో పదిలంగా దాచుకుంటా అని ప్రవీణ్ కుమార్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. తెలంగాణలో భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ఇక బీఎస్పీదే అన్నారు. బీఎస్పీకి రాజీనామా చేసిన తరువాత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్.. భారాస అధినేత కేసీఆర్‌తో సమావేశమయ్యారు. తన రాజకీయ భవిష్యత్‌పై నిర్ణయం ప్రకటించే అవకాశముంది.బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తులో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలలోని నాగర్‌ర్నూల్‌తో పాటు హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల నుంచి బీఎస్పీ పోటీ చేస్తుందని ఆ పార్టీ తెలంగాణ చీఫ్‌గా ప్రవీణకుమార్ ప్రకటించారు. నాగర్‌కర్నూల్ స్థానం నుంచి స్వయంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఎన్నికలో బరిలో దిగనున్నారని బీఎస్పీ ప్రకటించింది. ఇక హైదరాబాద్ స్థానం నుంచి ఎవరు పోటీ చేయాలన్నదానిపై బీఎస్పీ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ఇలాంటి తరుణంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఎస్పీకి రాజీనామా చేయటం పార్టీకి పెద్దషాక్ అని పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది.

# రాజ్యాంగాన్ని మార్చే ఆలోచన లేదు

## - కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

**న్యూఢిల్లీ,మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి బీజేపీ ప్రకటించిన తొలి జాబితాలో సీటు రాకపోవడంతో కొద్దిగా సైలెంట్ గా ఉండిపోయిన ఆయన.. ఆ తర్వాత మహారాష్ట్ర నుంచి 20 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాలో నితిన్ గడ్కరీ పేరు వచ్చింది. దీంతో తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించిన తర్వాత నితిన్ గడ్కరీ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓ టీవీ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూ.. కర్ణాటక బీజేపీ ఎంపీ అనంత్‌కుమార్ హెగ్డే వివాదాస్పద చట్టానికి సంబంధించిన ప్రశ్నపై చర్చించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు వస్తే రాజ్యాంగంలో మార్పులు చేస్తుందని జరుగుతున్న ప్రచారంపై కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. బీజేపీకి మూడింట రెండొంతుల మెజారిటీ వస్తే రాష్ట్రంలో హిందూ వ్యతిరేక మార్పులను రద్దు చేస్తామని కర్ణాటక బీజేపీ ఎంపీ అనంత్‌కుమార్ హెగ్డే అన్నారు. లేక తనకు మెజారిటీ వస్తుందో లేదో అని శాసనసభలో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని మార్చాలనే ఉద్దేశం మాకు లేదు.. మేము అలాంటి ప్రణాళిక ఏదీ చేయలేదు.. రాజ్యాంగాన్ని మార్చడం తప్పు.. ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి ఇలాంటివి మాట్లాడొద్దు అని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఎంపీ అనంత్‌కుమార్ హెగ్డే చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేదన్నారు. అయితే, అనంత్‌కుమార్ హెగ్డే తన వ్యక్తిగత వ్యాఖ్యలను బీజేపీకి అంటించొద్దు అని గడ్కరీ పిలుపునిచ్చారు.

ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడంలో ఈసీ విఫలమైంది

# జమ్మూ కాశ్మీర్‌లో కీలక పాత్ర పోషించాలి

## - నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా

**జమ్మూ కాశ్మీర్,మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మూ కాశ్మీర్‌లో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడంలో ఎన్నికల కమిషన్ పూర్తిగా విఫలమైంది అని మాజీ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా అన్నారు. అయితే, ఓటింగ్‌ను పూర్తిగా పునరుద్ధరించడంలో దేశ ఎన్నికల సంఘం పాత్ర పోషించాల్సి ఉందని మాజీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నుంచి మాకు ఎటువంటి అంచనాలు లేవు.. అయితే, జమ్మూ కాశ్మీర్‌లో ప్రజాస్వామ్య ప్రక్రియను పూర్తిగా పునరుద్ధరించడంలో అది పాత్ర పోషించాలి.. జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగి ఇప్పటికి 10 ఏళ్లు పూర్తయ్యాయి.. రాష్ట్రంలో లోక్‌సభతో పాటు శాసనసభకు కూడా ఎన్నికలు నిర్వహించాలని ఒమర్ అబ్దుల్లా డిమాండ్ చేశారు.కాగా, దేశ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ 'వన్ నేషన్ వన్ ఎలక్షన్'కు సంబంధించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది.. దీనిని జమ్మూకశ్మీర్ నుంచి ప్రారంభించడం ఉత్తమమని మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అన్నారు. జమ్మూకశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వానికి ఇదొక సువర్ణావకాశమన్నారు. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించే తేదీలను ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. నేషనల్ కాన్ఫరెన్స్ లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థులను సరైన సమయం వచ్చినప్పుడు ప్రకటిస్తామని చెప్పారు. కాశ్మీర్‌లోని మూడు స్థానాల్లో అభ్యర్థులను నిలబెడుతున్నట్లు ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు.



# ఎన్నికల్లో ఓటు హక్కు ప్రాముఖ్యత తెలిసే విధంగా ‘ఓటర్” చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**హనుమకొండ ప్రతినిధి,మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** రానున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో స్వీప్ ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో లోక్ సభ ఎన్నికలు 2024 పై స్వీప్ కార్యక్రమాల నిర్వహణ కు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ స్వీప్ కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, తదితర పోటీలను నిర్వహించాలని సూచించారు. ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును




వినియోగించుకునేలా ఓటరు చైతన్య కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో విభిన్న కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఓటరు చైతన్య కార్యక్రమాలపై సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం సాగించాలన్నారు. మోడల్ పోలింగ్ స్టేషన్లను గుర్తించాలని, అందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఓటర్లను ఆకట్టుకునేలా ప్రధాన కూడళ్లలో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతున్న పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ శాతం పెరిగే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, జిల్లా పంచాయతీ అధికారి, స్వీప్ నోడల్ ఆఫీసర్ లక్ష్మీ రమాకాంత్, డిఆర్డిఓ నాగపద్మజ, డిఇఓ డాక్టర్ అబ్దుల్ హై, జి డబ్ల్యు ఎం సి కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ హరి ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, నెహ్రూ యువ కేంద్ర జిల్లా కోఆర్డినేటర్ అన్వేష్, సెంట్రల్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, మెప్మా పీడీ బద్రు నాయక్, డిస్ట్రిక్ట్ యూత్, స్పోర్ట్స్ ఆఫీసర్ అశోక్ కుమార్, డిడబ్ల్యుఓ మధురిమ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం



**ఆత్మకూర్, మార్చి16 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిరుధాన్యాలతో గర్భిణీలకు, బాలింతలకు, పిల్లలకు సరియైన సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని అంగన్వాడి టీచర్ తనుగుల కరుణ అన్నారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఒకటో నెంబర్ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ కరుణ చిరుధాన్యాలపై గర్భిణీలకు బాలింతలకు పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం చిరుధాన్యాల చిత్రపటాలను చూపుతూ చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా,గర్భిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

# కవిత అరెస్ట్ అంటే మహిళలపై ఉక్కు పాదం మోపడమే..!

**- బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు**

**దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య**


**హనుమకొండ ప్రతినిధి,మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** కవిత అరెస్టు అంటే తెలంగాణ మహిళలపై ఉక్కు పాదం మోపడమే అని తాము భావిస్తున్నామని, దీని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, బిఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శనివారం భారత రాష్ట్ర సమితి జాతీయ అధ్యక్షుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ కెసిఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా బాలసముద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయం నుండి కాళోజి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి, రోడ్డుపై బైఠాయించి కాళోజీ జంక్షన్ లో ధర్నా చేసి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. అనేక హామీలు ఇచ్చి నెరవేర్చకపోవడం, పదేళ్ల నుండి కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి మోడీ, అమిత్ షా ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీల పై ప్రజా వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతుందన్నారు. మోడీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన, ప్రజల పక్షాన ఎవరు పోరాటాలు చేసిన, ప్రజల హక్కులు కోసం,రైతుల హక్కులు కోసం ఎవరు పోరాడిన ఆ వ్యక్తుల పైన,సంఘాల పైన, సంస్థల పైన,పార్టీల పైన,నాయకుల పైన కక్షపూరితంగా వ్యవహరిస్తూ, కేంద్ర ఆధీనంలో ఉన్నటువంటి సిబిఐ, ఐటి,ఈడి దాడులు చేయించి,అక్రమ అరెస్టులు




చేయిస్తూ,అందరిని కూడా భయభ్రాంతులను గురి చేస్తున్నారని ఆరోపించారు.గత మూడు సంవత్సరాల క్రితం రైతుల పక్షాన ఢిల్లీలో వారికి అండగా నిలబడినటు వంటి కేసీఆర్ ప్రభుత్వాన్ని దృష్టిలో ఉంచుకొని, అప్పటినుండి కేసీఆర్ పైన, కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ మనోస్థైర్యాన్ని దెబ్బ తీయాలనే ఉద్దేశంతో గతంలో, ఇప్పుడు ఎమ్మెల్యేల పైన, ఎంపీల పైన, మంత్రులపైన, ఈ డి,ఐటి దాడులు చేయిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలను కాపాడేటువంటి కేసీఆర్ పుత్రిక కవిత ను అకారణంగా ఈడీ దాడులు చేసి, అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటివి ఎన్ని చేసినా కూడా కెసిఆర్ ఆత్మస్థైర్యం దెబ్బ తిన్నదని,గులాబీ సైనికులు మరింత పట్టుదలతో పని చేయాలని హితువు పలికారు. క్షేత్రస్థాయిలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. కోర్టు గడువు ఇచ్చినా కూడా ఈ డి కోర్టును ధిక్కరించిందన్నారు. కోర్టు లపై గౌరవం ఉందని, ఈడి పైన పోరాటం చేస్తామని, కోర్టు లోనే తేల్చుకుంటామని అన్నారు. శాసనమండలి సభ్యుడు బస్వ రాజు సారయ్య మాట్లాడుతూ.. ముందస్తు ఇన్ఫర్మేషన్ లేకుండా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం బిజెపి కుట్ర అని, ఎన్నికల ముందు మోడీ రాక ముందు ఈడి వస్తుందని నిజం తేటతెల్లమైందని తెలుస్తోందన్నారు. మోడీ, అమిత్ షా,బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ డాక్టర్ సుధీర్ కుమార్, రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు, మాజీ కూడా చైర్మన్లు సుందర్ రాజు యాదవ్, మర్రి యాదవ రెడ్డి,వరంగల్ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య, కార్పొరేటర్లు సోదా కిరణ్, ఇమ్మడి లోహిత రాజ్,బొంగు అశోక్ యాదవ్, దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, పశ్చిమ నియోజకవర్గం కో–ఆర్డినేటర్లు తాళ్లపల్లి జనార్ధన్ గౌడ్, పులి రజనీకాంత్, మైనార్టీ సెల్ అధ్యక్షులు నయీముద్దీన్, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసిన ఆరూరి రమేష్





బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు
తెలంగాణ గారికి,

అయ్యా..!

నేను భారత రాష్ట్ర సమితి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి మరియు వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయుచున్నాను. నా రాజీనామాను ఆమోదించగలరు. నాకు పార్టీలో అవకాశాలు కల్పించినందుకు ధన్యవాదాలు.

ఇట్లు

అరూరి రమేష్,
మాజీ శాసన సభ్యులు, వర్ధన్నపేట.
బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు.

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆరూరి రమేష్ గత కొన్ని రోజులుగా పార్టీ మారే విషయంలో ఉత్కంఠ రేపిన.. ఎట్టకేలకు తెరపడింది. బిఆర్ఎస్ పార్టీకి, వరంగల్ జిల్లా అధ్యక్ష పదవకీ తాను రాజీనామ చేస్తున్నట్లు ఒక ప్రకటన విడుదల చేశా రు. అదే విధంగా ఇంతకాలం పార్టీలో అవకాశాలు కల్పించిన పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు కు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ జిల్లా అధ్యక్ష పదవికి, ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు లేఖ విడుదల చేశారు. తన రాజీనామా ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. ఇంతకాలం తనకు సహకరించిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు అని పేర్కొన్నారు.

## ఢిల్లీ మద్యం కేసుతో తెలంగాణకు ఏం సంబంధం?

**- ఇక్కడ ఆందోళనలు ఎందుకు చేస్తారు: కోమటిరెడ్డి**

**హైదరాబాద్,మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ మద్యం కేసుకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏం సంబంధమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారని తెలిపారు. ఇందుకు నిరసనగా ధర్నాలు చేసి ప్రజలను ఇబ్బందులు పెట్టడం ఎందుకన్నారు. ఇలా చేయడం ప్రజలను అవమానించడమే అన్నారు. ఓ అవినీతి కేసులో చర్యలు తీసుకుంటే ధర్నాలు చేసి ఏం సందేహం ఇవ్వబోతున్నారని అన్నారు. గతంలో చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసనలు తెలిపితే అడ్డుకున్నారని గుర్తు చేశారు.ఆనాడు ధర్నాలు అడ్డుకున్న వారే.. నేడు చేయడం విడ్డూరం. ఏపీ అంశాలపై హైదరాబాద్‌లో నిరసనలు ఎందుకన్నారు. కానీ కవితను ఈడీ అరెస్టు చేస్తే రాష్ట్రంలో ఆందోళనలు ఎందుకు చేస్తున్నారు? ఢిల్లీలోని ఈడీ కార్యాలయం ముందు చేసుకోండి. అమాయక కార్యకర్తలను రోడ్లపైకి తీసుకుని రావద్ద ని కోమటిరెడ్డి మండిపడ్డారు. ఆనాడు కెటిఆర్ హైదరాబాద్‌లో ధర్నాలను నిరసించిన విషయాన్ని ప్రస్తావించారు. ఢిల్లీ మద్యం కేసుకు, తెలంగాణ ప్రజలకు ఏం సంబంధమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారని తెలిపారు. ఇందుకు నిరసనగా ధర్నాలు చేసి ప్రజలను ఇబ్బందులు పెట్టడం ఎందుకన్నారు. గతంలో చంద్ర బాబు అరెస్టును ఖండిస్తూనిరసనలు తెలిపితే అడ్డుకున్నారని గుర్తు చేశారు.

# దళిత కాలనీలో దళితుల దాహం తీర్చిన రేవూరి

**దామెర, మార్చి16 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆశీస్సులతో దళిత కాలనీలో నూతన బోర్వెల్ ను మంజూరు చేయడం జరిగింది. బోర్వెల్ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పులుకుర్తి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ గన్ను సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ, దళిత కాలనీలో త్రాగడానికి మంచి నీరు దొరకక ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అదేవిధంగా వేసవికాలం రావడంతోమరింత నీటి కొరత ఉండడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున ఈ సమస్య ను ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి తెలియజేయగానే వెంటనే గ్రామంలో నూతన బోర్వెల్ ను మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా గ్రామంలోని పాత బోరింగ్ పంపులను రిపేరు చేయించడం జరిగిందని ఆయన అన్నారు.గత ప్రభుత్వం మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటింటికి మంచి నీటిని సరఫరా చేస్తామని హామీ ఇచ్చిన కెసిఆర్ కనీసం



దళిత కాలనీలో గొంతు తడుపుకోవడానికైనా నీటి చుక్కను సరఫరా చేయని దుర్మార్గుడు కేసీఆర్ అని ఆయన మండిపడ్డారు.గత ప్రభుత్వం గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా కోసం పైప్ లైన్ కనెక్షన్ ఇచ్చినప్పటికీ కూడా ప్రజలకు ఏ ఒక్క రోజు కూడా నీటి సరఫరా జరగాలేదని ఆయన గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో గతంలో గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసిందని ఆయన గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి ఆశీస్సులతో, రేవూరి ప్రకాష్ రెడ్డి అండదండలతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోవిందు సంధ్య, మాజీ ఎంపీటీసీ బొల్లం వేణుగోపాల్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ గోవిందు జయ రవికుమార్, మాజీ వార్డు సభ్యులు జిల్లెల్ల కృష్ణవేణి మురళి, లింగాల సరిత రాజు, కాంగ్రెస్ నాయకులు గోవిందు ఆదామ్, అంకేశ్వర పు రాంబాబు, గోవిందు ప్రేమ్ కుమార్, అడువాలా రాజు, బొల్లం సూర్య కిరణ్, కారోబార్ గోవిందు ఆనంద్, సిలుముల సీతయ్య, గోవిందు రమేష్ ,దండు రాజు, గోవిందు సుగుణాకర్ ,గోవింద సారయ్య, గోవిందు పోషాలు, కోయిల మొగిలి జిల్లెల్ల చిన్నక్క, కోయిల మార్తాలు పాల్గొన్నారు.

# సామాన్యులకు న్యాయం

**వరంగల్, మార్చి 16 (పీసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ వ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ– వరంగల్ చైర్మన్స్ కె.రాధాదేవి, యం.కృష్ణమూర్తి ఈ రోజు అనగా తేదీ 16.03.2024 రోజున న్యాయ సేవా సదనము భవనములో “జాతీయ లోక్ అదాలత్” ను ప్రారంభించారు.ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయమూర్తులు వై.సత్యేంద్ర, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ – కార్యదర్శి యం.సాయి కుమార్, హనుమకొండ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ – కార్యదర్శి జె.ఉపేందర్ రావు మరియు ఇతర న్యాయమూర్తులు, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలుకుర్తి ఆనంద్ మోహన్, హనుమకొండ బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జి.శ్రీధర్ రెడ్డి మరియు ఇతర న్యాయవాదులు, లోక్ అదాలత్ బెంచ్ మెంబర్లు, వివిధ బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులు మరియు కక్షిదారులు పాల్గొన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ నందు కక్షిదారులు హాజరు అయ్యి, తమ తమ కేసులను పరిష్కరించుకునేలా సిద్దం కావాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరిచి, రాజీ కుదుర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.రాధాదేవి మాట్లాడుతూ “రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో కోర్టులకు హాజరయి కేసును పరిష్కరించుకోవాలని తెలియజేశారు.



కోర్టు చుట్టూ పలుమార్లు తిరగవలసిన పని లేకుండా సుహృద్భావ వాతావరణంలో అప్పీలు లేని, న్యాయబద్ధమైన అంతిమ తీర్పు పొందాలంటే లోక్ అదాలత్ ను వినియోగించుకోవాలని సూచించారు. హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి యం.కృష్ణమూర్తి మాట్లాడుతూ “స్నేహపూరిత వాతావరణం లో ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన తీర్పు ద్వారా పరిష్కారం పొంది రాజీ పడాలని కక్షిదారులకు సూచించారు. జాతీయ లోక్ అదాలత్లో కేసుల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఈ జాతీయ లోక్ అదాలత్ లో వరంగల్ జిల్లాలో తొమ్మిది బెంచీలను ఏర్పాటు చేసి, మొత్తం 4713 పెండింగ్ కేసులను ఇందులో సివిల్ కేసులు– 49, యమ్.వి.ఓ.పి. కేసులు–28 (రూ. 1,40,92,176 /–) క్రిమినల్ కేసులు–4664 మరియు బ్యాంక్ పి.ఎల్.సి. కేసులు –05 (రూ.21,20,000/– ), బి.యస్.యన్.యల్. కేసులు–13పరిష్కరించడం జరిగిందన్నారు హన్మకొండ జిల్లాలో–09 బెంచీలను ఏర్పాటు చేసి, మొత్తం 3501 పెండింగ్ కేసులను ఇందులో సివిల్ కేసులు– 39, యమ్.వి.ఓ.పి. కేసులు–24, (రూ.1,13,75,000/–) క్రిమినల్ కేసులు–3455, మరియు బి.యస్.యన్.యల్. పి.ఎల్.సి. కేసులు రు: 10,965/– పంపిణీ చేసిపరిష్కరించడం జరిగిందన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో వివిధ కేసులను పరిష్కరించుటకు జిల్లా వ్యాప్తంగా వరంగల్ జిల్లాలో–.08, నర్సంపేట– 01 బెంచీలను, హన్మకొండ జిల్లాలో– 08, పర్కాలలో– 01 బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఈ జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ న్యాయసేవాధికార సంస్థ ద్వారా వరంగల్, హన్మకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు పలువురు న్యాయ వాదులు, వాది ప్రతివాధులు. పాల్గోన్నారు.

# ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం హేయమైన చర్య



**శాయంపేట, మార్చి16 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత జాగృతి యువజన రాష్ట్ర నాయకులు అమ్మ అశోక్ మాట్లాడుతూ నిజామాబాద్ ఎమ్మెల్సీ, భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను హైదరాబాదులోని నివాసంలో ఐటీ, ఈడీలు ఉదయం నుండి అక్రమంగా ఇంట్లోకి చొరబడి దాడులు చేసి అరెస్టు చేయడం హేయమైన చర్య అని భారత జాగృతి యువజన రాష్ట్ర నాయకులు అమ్మ అశోక్ అన్నారు. శుక్రవారం నాడు ఆయన మాట్లాడుతూ ఢిల్లీ లిక్కర్ స్కాం విషయంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సుప్రీంకోర్టులో పిటిషన్ వుండగానే సుప్రీం కోర్టు తుదితీర్పు రాకముందే శుక్రవారం ఎమ్మెల్సీ కవిత ఇంట్లో ఈడీ, ఐటీ దాడులు జరిపి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. గతంలో సుప్రీంకోర్టు స్వయంగా కవిత పైన ఎలాంటి అరెస్టులు గానీ, ఎంక్వ యిరీలు కానీ, దాడులు కానీ జరపకూడదని సుప్రీంకోర్టు చెప్పిన కోర్టు తీర్పుని గౌరవించకుండా బీజేపీ, కాంగ్రెస్ ప్రభు త్వం కలిసి బీఆర్ఎస్ పార్టీని అణచి వేయాలనే కుట్ర ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కూతురు ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసి, రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆయన అన్నారు.

# అభివృద్ధి పనులకు గ్రామ పంచాయితీ కార్యదర్శి శంకుస్థాపన



**పరకాల, మార్చి16 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండలం లక్ష్మీపురం గ్రామంలో శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి నిధుల నుండి గ్రామ అభివృద్ధికై నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఇట్టి అభివృద్ధి పనిని ఈరోజు గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ రెహనా రిజ్వాన కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో స్థానిక ఎంపిటీసీ సునీత శ్రీనివాస్ తాజా మాజీ సర్పంచ్ ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ ఉపసర్పంచ్ ఆముదాలపెల్లి క్రాంతి కుమార్ గౌడ్ వార్డు సభ్యులు పల్లెబోయిన సురేష్ ఎర్రబోయిన తిరుపతి పల్లెబోయిన సునీత నరసయ్య కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి పద్మశాలి చేనేత సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి బిక్షపతి నాగారం గ్రామ మాజీ ఉపసర్పంచ్ మాచబోయిన రాజు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు అజయ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు కిరణ్ రాజేశ్వర్ రాజయ్య గ్రామ ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం ఎన్నిక



**మేడ్చల్ మల్కాజ్గిరి, మార్చి16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ కాప్రా సర్కిల్ లోని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో శుక్రవారం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు తడూరి గగన్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళా విభాగంను ఎన్నుకున్నారు. రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా బద్దినేని అనంతలక్ష్మిని ఉపాధ్యక్షురాలు బూర్గుల సరోజ ని కాప్రా సర్కిల్ అధ్యక్షులుగా దాసరి దేవేందర్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నియామక పత్రాలు అందజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్ల సురేందర్ రెడ్డి, రాష్ట్ర కో - కన్వీనర్ భవన ఋషీ మహిళాలు తదితరులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# కొండగట్టు ఆంజనేయ స్వామి దర్శనం చేసుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర,మార్చి16 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలం శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో పవిత్రోత్సవం సందర్భంగా పాల్గొన్న ప్రత్యేక పూజలు నిర్వహించిన చొప్పదండి నియోజక వర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కవిత అరెస్టు ముమ్మాటికి అన్యాయమే...

**- మహిళలపై మోడీ ప్రభుత్వానికి ఉన్న గౌరవం ఇదేనా**

**- చొప్పదండి టిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు సుంకె రవి శంకర్**



**కొడిమ్యాల, మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** భారత జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమంగా అరెస్టు చేశారని చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకె రవి శంకర్ భారత రాష్ట్ర సమితి పిలుపుమేరకుకోడిమ్యల మండల కేంద్రంలో చౌరస్తాలో ధర్నాలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూఅధికారంలో ఉన్న బీజేపీ సర్కార్ దర్యాప్తు సంస్థలను తన గుప్పిట్లో పెట్టుకుని ప్రతిపక్ష పార్టీల పైన కక్ష సాధింపు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఎంపీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అని మండిపడ్డారు.తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీనిబలహీనపరచడానికి పకడ్బందీ వ్యూహమేనన్నారు.కవితను అన్యాయంగా అరెస్టు చేయడం తెలంగాణకు చీకటి రోజుగా ఆయన అభివర్ణించారు.కవిత పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మేనేని స్వర్ణలత,ఛైర్మన్ లు మేనేని రాజనర్సింగా రావు, పోలు రాజేందర్,సర్పంచ్ ల ఫోరం తాజా మాజీ మండల అధ్యక్షులు పునుగోటి కృష్ణారావు, సామల లక్షణ్,చీకట్ల సింధు,భారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాలరావు,పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, యూత్ మండల అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అబ్దుల్ శుకూర్,ఉపాధ్యక్షులు రొడ్డ శరత్,మాజీ సర్పంచ్ లు ఏగుర్ల తిరుపతి,పిల్లి మల్లేశం, మల్యాల మహిపాల్,బొడ్డు రమేష్, నాయకులుపాదం శీను,కాయిత రాజు,దీకొండ చంద్రశేఖర్,రాకేష్,ఎంద్రికాయల శ్రీనివాస్, బండి రాజేందర్,ఆకునూరి మల్లయ్య, నేదురిపవన్,గుండు రాజ్ కుమార్,చాంద్ పాషా,కొలకానిసత్యం, రాచకొండ చంద్రమోహన్,దుబ్బాక అరుణ్, గుండురమేష్, బొడ్డుప్రాంఛీజ్ ,తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు బిఆర్ఎస్ నాయకుల నిరసన



**రామడుగు, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో మాజీ సీఎం కెసిఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమంగా అరెస్టు చేసిన సందర్భంగాకేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైవ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతూ ధర్నా చేసిన టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంట్ల జితేందర్ రెడ్డి, బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావుమార్కెట్ చైర్మన్ మామిడి తిరుపతి, సీనియర్ నాయకులు కలిగేటీ లక్ష్మణ్, మాజీ మార్కెట్ చైర్మన్ గంట్లవెంకట్ రెడ్డి, ఎలుకపెల్లి లచ్చయ్య,స్థానిక సర్పంచ్ పంజాల ప్రమీల జగన్మోహన్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు మామిడి నరసయ్య,కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ దాసరి రాజేందర్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ చాడ ప్రభాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు నాగి శేకర్, సర్పంచులు, బండ అజయ్ రెడ్డి, చాడ శేఖర్ రెడ్డి, జవ్వాజి శేఖర్, బక్కచెట్టి నరసయ్య, సైండ్లా కరుణాకర్, ఎంపిటిసిలు పాపిరెడ్డి, కనకం కనకయ్య, మాజీ సర్పంచులు జూపాక మునిందర్, గునుకొండ అశోక్, ఒంటెల వెంకటరమణరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు శనిగారపు అనిల్ కుమార్, కొడిమెల రాజేశం, గడ్డం మోహన్రావు, చెన్నూరు శ్రీకాంత్ రెడ్డి, ఎండి సోహెల్,సీనియర్ నాయకులు లంక మల్లేశం, వరుణ్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు శనిగారపు అర్జున్, యూత్ మండల అధ్యక్షులు ఆరెపల్లి ప్రశాంత్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు యూత్ నాయకులు, నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ నిరసన



**చిట్యాల, మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను. హైదరాబాదులో తన నివాసంలో.ఐటి. ఈడిలు ఉదయం నుండి అక్రమంగా ఇంట్లోకి చొరబడి దాడులు చేసి అరెస్టు చేయడం హేమమైన చర్య అని. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల బిఆర్ఎస్. పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేసినారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.విచారణ పేరుతో అయోమయానికి గురి చేసిన కేంద్ర ప్రభుత్వము సంస్థ ఈడీ తీర లోక్.సభ ఎన్నికల ముందు అకారణంగా ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడము రాజకీయ కక్ష కోసం కేంద్ర ప్రభుత్వము సంస్థను ధ్రునియోగం చేయడమేనని దుయ్యబట్టారు రాష్ట్రాన్ని చెల్లాచెదురు చేసి తన ఆధీనంలోకి తెచ్చుకునేందుకు బిజెపి జాతీయ నేతల పన్నిన రాజకీయ కుట్రల్లో భాగమేనన్నారు.ఈ కార్యక్రమంలో.మండల పార్టీ అధ్యక్షులు ఆరెపల్లి మల్లయ్య.ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్.మండల ఉపాధ్యక్షులు గుర్రపు తిరుపతి గౌడ్.పి ఎస్ సి ఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి యూత్ మండల అధ్యక్షులు నవీన్.అధ్యక్షులు జమ్ముల తిరుపతి.చిట్యాల టౌన్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీధర్ గౌడ్. దామెర రాజు.చిలుముల రమణాచారి.ల్యాండ్ శంకర్రావు.దొడ్డ శంకర్. శ్రీదేవి చెర్ల చందు. చిట్యాల మండల సోషల్ మీడియా ఇన్చార్జి కట్కూరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఒత్తిడిని జయించాలి

**- నడికూడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్**



**పరకాల, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండలం మల్లక్కపేట గ్రామం నందు ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 80 పరీక్ష ప్యాడ్లు మరియు పెన్నులను, పెన్సిళ్లను పంపిణి చేసినా నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడిని జయిస్తూ విజయం సాధించాలని అన్నారు, 18 వ తారీకు నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్న సందర్భంగా పరీక్ష సమయంలో విద్యార్థులకు ఒత్తిడి ఉంటుందని దానిని పక్కకు పెడుతూ లక్ష్యంవైపు దూసుకెళ్లాలన్నారు, ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకు రావాలన్నారు. ఉన్నత విద్యకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. విదేశీ విద్యకు ఆర్థిక చేయూతనిస్తుందని చెప్పారు. అనంతరం విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు.ఈ కార్యక్రమం ఉమ్మడి పరకాల మండల ఎస్సి సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షుడు గడల రమేష్, కంటాత్మకూరు యూత్ కాంగ్రెస్ నాయకులు నాగుల వినయ్, పాలకుర్తి కిషోర్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

**- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ డిబిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవ వేడుకలు!**



**హసన్‌పర్తి, మార్చి 16(పిసిడబ్ల్యు న్యూస్):** మహిళలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోని మహనీయుల ఉద్యమ స్ఫూర్తితో మహిళలందరూ ఉద్యమించి తమ హక్కులను సాధించుకోవాలని,దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం హసన్‌పర్తి మండలంలోని సీతంపేట గ్రామంలో డిబిఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా మాతా సావిత్రిబాయి పూలే,అమ్మ రమాబాయి చిత్రపటాలకు ఉపాధి హామీ కూలీలైన హక్కుదారులతో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం అడుగడుగునా ఉల్లంఘిస్తూ కూలీల హక్కులను కాలరాస్తుందన్నారు.కొత్త కొత్త జీవోలని తీసుకువస్తూ కూలీల గొంతునొక్కుతుందన్నారు.నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం, ఆధార్ యాప్ బ్యాంకు అకౌంట్ తదితర వాటిని తరపైకి తెస్తూ కూలీలను పనులకు దూరం చేయాలని చేస్తుందన్నారు. సమాజంలో ఎలాంటి హక్కులు లేకుండా అనిచివేతకు గురవుతున్న మహిళలకు భారత రాజ్యాంగంలో అనేక హక్కులను రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించారని, మొట్టమొదటి కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో స్త్రీలకు ఆస్తిలో వాటా కల్పించడంతోపాటు రాజ్యాధికారంలో కూడా రిజర్వేషన్ తీసుకురావాలని సంకల్పించి "హిందూ కోడ్"బిల్లును నాడు పార్లమెంటులో ప్రవేశపెట్టాడని గుర్తు చేశారు. న్యాయశాఖ మంత్రిగా తాను స్వయంగా ప్రవేశపెట్టిన హిందూ కోడ్ బిల్లు దిగిపోవడంతో మనస్థాపానికి గురై నైతికంగా పదవిని గడ్డి పోచతో భావించి కేంద్ర న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశాడని తెలిపారు. నేటికీ మహిళల మీద హత్యలు, అత్యాచారాలు, దాడులు, దౌర్జన్యాలు గృహహింస పెరిగిపోతున్నదని, ఆడ మగ సమానమై, మహనీయులు కలలు కన్నా, అమరుల ఆశయ సాధనమైన, సమ సమాజం ఏర్పడేదాకా మహిళలందరూ ఐక్యంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,తిరుపతి,సారయ్య,పెద్దెత్తున మహిళ ఉపాధి హామీ కూలీలైన హక్కుదారులు పాల్గొన్నారు.

# పరకాల ఉద్యమ చరిత్రను తెలిపే చిత్రం రజాకార్

**- బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి**



**పరకాల, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతోమంది ఉద్యమకారులు రజాకార్ల చేతిలో మృతి చెందిన సంఘటనను చరిత్ర మనందరికీ చెప్తూనే ఉంది. శనివారం రోజు పరకాల బిజెపి పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో రజాకార్ చిత్రాన్ని పరకాల బిజెపి నాయకులు వీక్షించారు.ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ తమ ప్రాంత స్వతంత్ర ఉనికిని కాపాడుకునేందుకు ఎంతోమంది వీరులు రజాకార్ లతో పోరాడిన సన్నివేశాలను చరిత్రకు ఎక్కించిన చిత్రం రాజాకార్. దక్కన్ ప్రాంతంలో రజాకార్లు చేసిన హింసకాండ, మన మహిళలపై చేసిన వికృతి చేష్టలను, ప్రజల దాన,మాన ప్రాణాలు కాపాడేందుకు తెలంగాణ పౌరులు పోరాడిన రీతిని చూస్తే మన రోమాలు లేచాయని అన్నారు. పరకాల ప్రాంతంలో రజాకారులను ఎదిరించి పోరాడిన ఎంతోమంది ఉద్యమకారులను మన ముందు కనపడే విధంగా రజాకార్ సినిమా తీయడం జరిగిందని రజాకార్ సినిమాను చూసి ప్రతి ఒక్కరు మన చరిత్రను తెలుసుకోవాలని కోరారు. మన చరిత్ర తెలుసుకొని తీసిన రజాకార్ సినిమా చిత్ర యూనిట్ కు పరకాల ప్రాంత ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రాన్ని వీక్షించిన వారిలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్ ,కౌన్సిలర్ కొలనుపాక బద్రయా ,బెజ్జెంకి పూర్ణచారి, బిజెపి పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్,బూత్ అధ్యక్షులు ముత్యాల దేవేందర్ ,బీరం రాజీ రెడ్డి, తడ్క విక్రమ్ గౌడ్ ,దాసరి వెంకన్న ,కృపాకర్ రెడ్డి, బిజెపి నాయకులు పచ్చికెంతన్ రెడ్డి, పూర్ణచందర్, ఉడుత చిరంజీవి, మహేందర్ రెడ్డి, జూపాక ప్రదీప్ ఉన్నారు.

# కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ నర్సాపూర్ ప్రధాన కూడలి వద్ద ధర్నా



**నర్సాపూర్, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ పక్షపాత వైఖరిని ఖండిస్తూబీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పిలుపుమేరకు. నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలో ధర్నా నిర్వహించారు.బిఆర్ఎస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఐటి, ఈడి, సిబిఐ లాంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రతిపక్ష పార్టీలను అణచివేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని సునితాలక్ష్మారెడ్డి విమర్శించారు. అక్రమ కేసులను ఎత్తివేసేంతవరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దొంతి రెడ్డి సంతోష్ రెడ్డి నర్సాపూర్ మున్సిపల్ పట్టణ ఛైర్మెన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీం ఉద్దీన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చంద్రా గౌడ్,మన్సూర్ , యువ నాయకులు, జెడ్పీటీసీ లు బాభ్యా నాయక్, సంతోష్ మేఘమాల,కవితా అమర్ సింగ్,ఆంజనేయులు, రమేష్ గౌడ్ ,ఎంపీపీలు హలావత్ రాజు నాయక్ ,మంజుల కాశీనాథ్,కల్లూరి హరి కృష్ణ,వావిలాల నర్సింలు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు భోగ శేకర్ ,రాజా రమరణ గౌడ్ ,సార రామా గౌడ్, వీరన్న గారి శ్రీనివాస్ రెడ్డి , భూపాల్ రెడ్డి , భోగ శేకర్ , నర్సాపూర్ పార్టీ పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి, సీనియర్ నాయకులు సత్యం గౌడ్, తొంట వెంకటేష్ ,సూరారం నర్సింలు, షేక్ హుస్సేన్,కౌన్సిలర్ లు దావూద్ ఖాన్ ,పంబల్ల రాంచందర్, తంగేడుపల్లి ఆంజనేయులు,బీ ఆర్ ఎస్ కే వీ జిల్లా అధ్యక్షులు శివ శంకర్ రావు, ఎంపీటీసీ గుంజరి ప్రవీణ్ , సర్పంచ్ లు శ్రీశైలం యాదవ్ , సేనాదిపతి,రవి కుమార్,జితేందర్ రెడ్డి , నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద యెత్తున హాజరుకావడం జరిగింది.

# భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి



**హనుమకొండ ప్రతినిధి, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ లోని శ్రీ భద్రకాళి దేవాలయంలో శనివారం భద్రకాళి అమ్మవారిని రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే దంపతులు, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వినోద్ కుమార్, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ రాజేశ్వర్ రావు, హైకోర్టు రిజిస్ట్రార్లు నందికొండ నర్సింగరావు, ప్రవీణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, వరంగల్, హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ కె. రాధాదేవి, జస్టిస్ ఎం. కృష్ణమూర్తి, ఇతర న్యాయమూర్తులు శనివారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో పాటు న్యాయమూర్తులకు ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# కాంగ్రెస్ నాయకులతో కుమ్మక్కై పంచాయతీ కార్యదర్శి వాటర్ పైపులైన్‌కు శంకుస్థాపన

### - ఫోటో కాల్ విస్మరించిన పంచాయతీ కార్యదర్శి
### - బీఆర్ఎస్ ఎంపీటీసీ బీరం రజనీకర్ రెడ్డి ఆరోపణ



**ఆత్మకూర్, మార్చి16(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను విస్మరించి ఫోటో కాల్ ను పాటించకుండా, ఇష్టానుసారంగా గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం వాటర్ పైపులైన్కు శంకుస్థాపనలు చేశారని బీఆర్ఎస్ పార్టీ గూడేపాడు ఎంపీటీసీ బీరం రజనీకర్ రెడ్డి విలేకరి సమావేశంలో ఆరోపించారు. శనివారం కాంగ్రెస్ పార్టీ చెందిన నాయకులతో కుమ్ముక్కై, పంచాయతీ కార్యదర్శి కాంతి కుమార్ ఏడు లక్షల రూపాయలతో శంకుస్థాపన చేశారని ఆయన ఆరోపించారు. గ్రామ ప్రత్యేక అధికారి గాని, సంబంధిత అధికారులు ఎవరూ లేకపోయినా శంకుస్థాపనలు చేశారన్నారు. కనీసం ఒక ఎంపీటీసీగా తనకు సమాచారం ఇవ్వకుండా గ్రామపంచాయతీ తీర్మానం లేకుండానే శంకుస్థాపనలు చేయడంలో రహస్యం ఏంటి అని ఆయన ప్రశ్నించారు. ఫోటో కాల్ విషయంలో సంబంధిత జిల్లా కలెక్టర్కు పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్ పై ఫిర్యాదు చేస్తానన్నారు.

# ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలి

### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ



**పెద్దపల్లి జిల్లా,జూలపల్లి: మార్చి 16: (పిసిడబ్ల్యూ న్యూస్):** విద్యార్థులు తమకు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ తమ లక్ష్యాలను చేరుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. శనివారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ జూలపల్లి మండలం వెంకట్రావుపల్లిలో పౌర పఠన మందిరాలను (లైబ్రరీల)ను ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో యువతీ యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విధంగా ఇప్పటి వరకు 15 పౌర పఠన మందిరాలను ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామపంచాయతీ భవనంలో ఒక గది కేటాయిస్తే పౌర పఠన మందిరం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఒక్కొక్క పౌర పఠన మందిరానికి జిల్లా గ్రంధాలయ సంస్థ ద్వారా 40,000 విలువగల ఫర్నిచర్, 10 వేల రూపాయల విలువ గల పోటీ పరీక్షలకు కావాల్సిన పుస్తకంలో అందజేస్తున్నామని అన్నారు. పౌరపఠన మందిరానికి ప్రతినెల పత్రికలకు కొనుగోలు నిమిత్తం 1000 రూపాయలు, 1000 రూపాయల గౌరవ వేతనము గ్రంథాలయ సంస్థ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. ఒక కుటుంబ జీవన విధానాన్ని విద్య మారుస్తుందని,కుటుంబంలో ఒక సభ్యుడు బాగా చదువుకొని మంచి స్థాయికి చేరుకుంటే, సమాజంలో చాలా మందికి స్ఫూర్తి అవుతాడని, తమ కుటుంబం సైతం విద్యపై శ్రద్ధ పెట్టిన కారణంగా మంచి స్థితిలో ఉందని తెలిపారు. పౌర పఠన మందిరాన్ని గ్రామంలోని నిరుద్యోగ యువతీ,యువకులు, విద్యార్థులు సంపూర్ణంగా వినియోగించుకోవాలని, పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు అందుబాటులో ఉంచుతామని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో పౌర పఠన మందిరాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ ప్రారంభించారు. స్థానిక జెడ్పిటిసి, సంబంధిత అధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు తదితరులు, పాల్గొన్నారు.

# వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కౌడిపల్లి బస్టాండ్‌లో తాగడానికి మినరల్ వాటర్ ఏర్పాటు

### - వేసవికాలంలో తాగునీరు ఏర్పాటు



**మెదక్, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం బస్టాండ్ పరిధిలో ప్రయాణికుల కోసం మినరల్ వాటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా నీటిని ఏర్పాటు చేయడం మంచి విశేషం అలాగే గత సంవత్సరం నుండి ధర్మసాగర్ గ్రామస్తుడైన శ్రీధర్ ఈ మినరల్ వాటర్ ని అందించడం ఎంతో గొప్ప విశేషం ప్రతిరోజు ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా మినరల్ వాటర్ ని ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుతానని శ్రీధర్ తెలియజేశాడు. మెదక్ డిపో మేనేజర్ సుధా కౌడిపల్లి బస్టాండ్ కు విచ్చేసి ప్రయాణికుల కోసం ఏర్పాటుచేసిన త్రాగునీటిని కొబ్బరికాయ కొట్టి ప్రయాణికులకు వాటర్ అందించడం జరిగింది. అలాగే ఇలాంటి మంచి పనులు చేసినందుకు మినరల్ వాటర్ అందించిన శ్రీధర్ ని శాలువాతో సన్మానించి బహుమతి బహుకరించింది. ఇలాంటి మంచి పనులు చేయడం గొప్ప విశేషం అని తెలియజేసింది.



# ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును ఖండిస్తూ బస్టాండ్ వద్ద రాస్తారోకో...



**తొర్రూర్,మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టు చేయడంతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ శనివారం రోజున తెలంగాణ బందుకు పిలుపునిచ్చారు.అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో ధర్నా కార్యక్రమాన్ని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నిర్వహించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రసంగిస్తూ టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టుకు బిజెపి కాంగ్రెస్ రాజకీయంగా దెబ్బతీయడానికి ఆడుతున్న నాటకం అని అన్నారు. బిజెపి అధికారాన్ని దుర్వినియోగం చేయడమే కాకుండా దర్యాప్తు సంస్థలను తన స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవటం సిగ్గుచేటు అని అన్నారు.అక్రమంగా అరెస్టు చేసిన కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టును తీవ్రంగా ఖండించారు. హనుమకొండ, ఖమ్మం ప్రధాన రహదారి కావడంతో రాస్తా రోకోధర్నాతో కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు ఎంత ఇబ్బంది పడినట్లు వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ,పెద్ద వంగర ,రాయపర్తి మండలాల పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతన్నకు ఇంకెన్నాళ్లు ఈ అప్పుల బాధలు...



**నడికూడ, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ఆధ్వర్యంలో రైతన్నకు ఇంకెన్నాళ్లు ఈ అప్పుల బతుకులు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గోడ పోస్టర్ విడుదల చేశారు ఈ సందర్భంగా వరికెల కిషన్ రావు మాట్లాడుతూ రైతుల మేలు చేసే పార్టీని గెలిపిద్దాం అని కేంద్రంలో రైతు రాజ్యం స్థాపించుకుందామని అన్నారు దేశం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ మనకి ఈ అప్పుల బతుకులకు మన ఓటుతో రైతు రాజ్యం స్థాపించుకుంటేనే మనం గౌరవంగా బతకలో అని అన్నారు ఈ సందర్భంగా 5 తీర్మానాలు సమావేశం లో ప్రవేశపెట్టారు లాభసాటి ధర రైతు పండించిన పంట సాగు ఖర్చులకు మూడు రేట్లు ఎక్కువగా ఉండే విధంగా కనీసం మద్దతు ధర నిర్వహించాలని ఎంఎస్‌పికి చట్టబద్రత ప్రకటించిన కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని పంట బీమా పథకంలో బీమా ప్రీమియం మొత్తం కేంద్ర ప్రభుత్వమే భరించి పంట నష్టం జరిగిన నెల రోజుల్లోపు సంబంధించిన రైతుకు నష్టపరిహారం అందించే విధంగా చట్టం అమలు చేయాలని అన్నారు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలీలతో సంబంధం ఉన్న వ్యవసాయ పనులకు సంబంధించిన రైతు 50 శాతం శాతం ఖర్చు భరించే విధంగా అనుసంధానం చేయాలని కోరారు పంట రుణాలపై రైతులతో పాటు కౌలు రైతులకు సాగు చేస్తున్న ప్రతి ఎకరా పంటకు రుణాలు అందించాలని అలాగే తప్పించుకోలేని అత్యవసర ఖర్చులు పరిస్థితులు వచ్చినప్పుడు కౌలు రైతులకు పంట రుణాలకు అదనంగా షూరిటీ లేకుండా రుణాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బిక్షపతి నడి కూడా మండల అధ్యక్షులు వంకే రాజు రైతు నాయకులు హింగే రవీందర్ సూకినే సుధాకర్ రావు పిట్టల మహేందర్ తంగెడ నగేష్ మహేందర్ ఎల్తూరి సామి కడారి రాజు ముడిగడప శేషు ఎర్రబెల్లి సంపత్ రావు బచ్చు వెంకట్రావు ఎండి మదర్ ఇరువాలా సతీష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, కార్పొరేటర్లు



**హనుమకొండ ప్రతినిధి, మార్చి 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో శనివారం సీఎం రేవంత్ రెడ్డిని, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో వరంగల్ పశ్చిమ కార్పోరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ – రజాలి, శ్రీమాన్ తో పాటు వివిధ డివిజన్ ల కార్పొరేటర్లు, మాజీ ఎమ్మెల్సీ, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి భాస్కర్ వరంగల్ పశ్చిమ కార్పొరేటర్లు 61వ డివిజన్ కార్పొరేటర్ ఎలిగంటి రాములు, 54వ డివిజన్ కార్పొరేటర్ గుంటి రజితశీను, ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలకు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకన్న, 31వ డివిజన్ కార్పొరేటర్ మామిళ్ళ రాజు, అజీజ్ ఖాన్, మాజీ కార్పొరేటర్లు తాటిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, అబుబాకర్, బొజ్జ సమ్మయ్య, డాక్టర్ శ్రావణ్ కుమార్, యుగేందర్, రత్నాకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ సైనికులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.


# కల్వకుంట్ల కవిత అరెస్టును నిరసిస్తూ రహదారిపై పార్టీ శ్రేణుల నిరసన



**పెద్దపల్లి జిల్లా, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ పక్షపాత వైఖరిని ఖండిస్తూ పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే దాసరి ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం నిర్వహించాయి.ఐటి, ఈడి, సీబీఐ లాంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రతిపక్ష పార్టీలను అణచివేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని వారు విమర్శించారు.కేసులను ఎత్తివేసేంతవరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాక్షేత్రంలో పోరాటం కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర,మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం బోయినిపల్లి మండలం కొత్తపేట గ్రామంలో లేదా ల్యాద యాదగిరి మరియు పెద్ద మల్లవ్వ- మల్లయ్య గార్ల స్మారకంగా శ్రీ చైతన్య డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ ల్యాద శ్రీనివాస్, పెద్ది ఓదెలు, ఆధ్వర్యంలో నిర్వహించిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి నియోజకవర్గ మేడిపల్లి సత్యం నియోజకవర్గంలో పలు వివాహాలకు హాజరై నూతన వధువువరులను ఆశీర్వదించిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఇట్టి కార్యక్రమంలో ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి





**పెద్దపల్లి జిల్లా,మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** నెహ్రూ యువ కేంద్ర, కరీంనగర్ ఆధ్వర్యంలో శ్రీ మదర్ తెరిసా ఇంజనీరింగ్ కాలేజ్ పెద్దపల్లి వారి సహకారంతో ఈరోజు ఇంటెన్సివ్ ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెహ్రూ యువ కేంద్ర అధికారి వెంకట్ రాంబాబు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని అలాగే అర్హత కలిగిన ప్రతి ఒక్కరు కూడా తమ యొక్క ఓటును నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటు యొక్క ప్రాముఖ్యత గూర్చి వారికి తెలియజేయడమైనది.నెహ్రూ యువ కేంద్ర యువజన అధికారి ఎం.వెంకట రాంబాబు,నెహ్రూ యువ కేంద్ర కార్యక్రమాల గురించి విద్యార్థి విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో తాగునీటి సమస్యలు లేకుండా తగు చర్యలు

### - మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు

**సుల్తానాబాద్,మార్చి 16 (పీసిడబ్ల్యూ న్యూస్):** రానున్న వేసవి కాలంలో తాగునీటి సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అశోక్ నగర్ సమీపంలో ఉన్న త్రాగునీటి బావిని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ గట్టెపల్లి మానేరు పరివాహక ప్రాంతం నుండి నిత్యం నీటి సరఫరా స్థానిక భావి కి జరుగుతుందని, రానున్న వేసవికాలంలో ఎలాంటి ఇబ్బందులు ప్రజలకు తలెత్తకుండా మంచి నీరును అందించేందుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు. మున్సిపల్ సిబ్బంది కి మంచినీటి క్లోరినేషన్ ప్రతి రోజు చేయాలనీ ఆదేశించారు. ఎక్కడ లీకేజీలు ఉన్న సత్వరమే స్పందించి వాటిని పరిష్కరిస్తున్నామని వేసవికాలంలో ఎవరు ఇబ్బందులు పడవద్దనే సంకల్పంతోనే నిత్యం పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



# 60 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ



**శాయంపేట, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని మండలంలో గురుకులం తిర్యానీ పాఠశాలలో శనివారం, అమ్మశ్రీకాంత్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు పాగ్దావం ప్యాడ్స్ పెన్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో గురుకులం తిర్యాని ప్రిన్సిపాల్ రేణుకదేవి , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో ఇరువర్గాలకు సమన్యాయం

**- జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక**

**సుల్తానాబాద్, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు సమన్యాయం జరుగుతుందని సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి జి.ఎస్.ఎల్. ప్రియాంక అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్ట్ ఆవరణలో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి ప్రియాంక మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన నేరాలకు కోర్టుల చుట్టూ తిరిగి వ్యయప్రయాసాలకు గురికాకుండా రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చునని, ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించబడ్డ కేసులలో ఇరువర్గాలకు న్యాయం జరుగుతుందనీ అన్నారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు తప్పకుండా పాటించాలని, మద్యం తాగి వాహనాలు నడపడం నేరమని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వాహనదారులకు గత వారం రోజుల నుండి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి పెద్ద ఎత్తున జరిమానాలు విధించినట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్ , కుటుంబ తగాదాలు, భార్యాభర్తల వివాదాలు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులకు సంబంధించి 230 కేసులను పరిష్కరించునట్లు తెలిపారు. పలువురు న్యాయవాదులు వివిధ చట్టాలపై కక్షదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏపిపి శ్యాం ప్రసాద్, ఏజిపి మేకల తిరుపతిరెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు ఆలూరి శ్రీనివాసరావు,సుల్తానాబాద్,జూలపల్లి, శ్రీరాంపూర్ ఎస్ఐ లు శ్రవణ్ కుమార్, శ్రీధర్, ఓంకార్ యాదవ్ లతో పాటు పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పదవ తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు

**- 144 సెక్షన్ ఏర్పాటు విద్యాశాఖ అధికారి**

**చిట్యాల, మార్చి16 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోపదవ తరగతి వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింగిందని చిట్యాల మండల విద్యాశాఖ అధికారి కోడెపాక రఘుపతి తెలిపారు. . మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మొత్తం 338 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. చిట్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 158మంది, గురుకుల పాఠశాలలో 180 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారు. అని తెలిపారు రెండు పరీక్షా కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు ఏర్పాటు చేసి వసతులను పరిశీలించడం పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాల ఏర్పాటు, లైటింగ్, ఫర్నీచర్, ఫ్యాన్ లను పరిశీలించడం . వేసవి దృష్ట్యా విద్యార్థులకు అవసరమైన తాగునీటి వసతి ఏర్పాటు చేయడం .ఈనెల 18 నుంచి ఉదయం 9.30 నిమిషాలకు పరీక్ష ప్రారంభమవుతుందని,పరీక్ష కేంద్రాలు వద్ద వైద్య శిబిరం, 144 సెక్షన్ ఏర్పాటు చేయడం పరీక్ష కేంద్రాలకు సరిపడా ఇన్విజిలెటర్లు, సిబ్బందిని నియమించడం జరిగింది. అని తెలిపారు.

# యువత లక్ష్యాల సాధనకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం

**- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ - టాస్క్ సెంటర్ ను యువత వినియోగించుకొని తమ నైపుణ్యాలను పెంచుకోవాలి - టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం**






**పెద్దపల్లి జిల్లా, మార్చి 16:(పిసిడబ్ల్యూ న్యూస్):**మన కెరియర్ లో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే మార్కెట్ డిమాండ్ ప్రకారం ఎప్పటికప్పుడు మన నైపుణ్యాలను అప్‌డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి పట్టణంలోనీ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న జిల్లా సమాఖ్య భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన టాస్క్ నైపుణ్య శిక్షణా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యార్థులకు విద్యార్హతలతో పాటు ఇతర నైపుణ్యాలు ఉంటే ఉపాధి లభిస్తుందని,మార్కెట్ లో వివిధ కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు ముందస్తుగా అందించి ఉద్యోగ నిర్వహణకు వారిని సన్నద్ధం చేసేందుకు నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఉపయోగపడతాయని అన్నారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలో టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రం ప్రారంభించామని, జూన్ మాసంలో కంపెనీలు ఉపాధి డ్రైవ్ చేపడతాయని, అంతకంటే ముందు ఒక బ్యాచ్ కు శిక్షణ అందించి వారిని సన్నద్ధం చేసేందుకు టాస్క్ సెంటర్ త్వరగా ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రంలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, టాస్క్ సెంటర్ ద్వారా విద్యార్థులకు 110 కు పైగా వివిధ రకాల కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందని, ఈ అవకాశాలను యువత వినియోగించుకొని జీవితంలో ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మన జీవితంలో ఆశించిన లక్ష్యాన్ని సాధించేందుకు మన నైపుణ్యాలను ఎప్పటి కప్పుడు అప్ డేట్ చేసుకోవాలని, నూతన అంశాలను ఎప్పటికప్పుడు నేర్చుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. యువత నిర్దేశించుకున్న లక్ష్య సాధనకు సంపూర్ణ సహకారం అందిస్తామని, వారికి అవసరమైన గైడెన్స్, నైపుణ్య శిక్షణను టాస్క్ సెంటర్ అందిస్తుందని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ యువత భవిష్యత్తుకు భరోసా కల్పించడానికి టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రం ఉపయోగపడుతుందని, ఉద్యోగం కోసమే కాకుండా చిన్న, చిన్న వ్యాపారాలు ప్రారంభించడం కోసం అవసరమైన గైడెన్స్ సైతం టాస్క్ సెంటర్ అందిస్తుందని అన్నారు. పోటీ ప్రపంచంలో మనం నిలదొక్కుకోవా లంటే మన నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగు పరుచుకోవాలని, ప్రపంచంలో వస్తున్న మార్పులకు సన్నద్ధం కావాలని, గతంలో కేవలం విద్యార్హతలతో మాత్రమే ఉద్యోగాలు లభించాయని, ప్రస్తుతం విద్యార్హతలతో పాటు తప్పనిసరిగా నైపుణ్యాలు, కమ్యూనికేషన్స్ స్కిల్స్ చాలా అవసరమని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో 1500 మందికి పైగా విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వారిలో 300 మందికి పైగా విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయని, 500 మంది ఎంపిక ప్రక్రియలో ఉన్నారని, అవసరమైన శిక్షణను అందించేందుకు టాస్క్ సెంటర్ కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. టాస్క్ సెంటర్ వద్ద అవసరమైన ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని భవిష్యత్తు అవసరాల దృష్ట్యా టాస్క్ సెంటర్ ను మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని, పెద్దపల్లి జిల్లాలోని యువతకు అవసరమైన నైపుణ్యాలు అందించేందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు సంపూర్ణ సహకారం అందజేస్తారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి మాట్లాడుతూ పోటీ ప్రపంచంతో సమాంతరంగా పెద్దపల్లి యువత ఎదిగేందుకు విద్యతో పాటు నైపుణ్యాల అభివృద్ధి అవసరమని, దీనికోసం ప్రత్యేకంగా టాస్క్ సెంటర్ ను ఏర్పాటు చేసిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రికి, పెద్దపల్లి ఎమ్మెల్యేకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ ను యువత పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, ఇక్కడ నైపుణ్యం గల అధ్యాపకులు అందుబాటులో ఉన్నారని, మార్కెట్ డిమాండ్ అనుగుణంగా అవసరమైన కోర్సులను పూర్తి చేసి ఉపాధి సాధన దిశగా యువత ముందుకు సాగాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాల ప్రకారం పెద్దపల్లి జిల్లాలో టాస్క్ నైపుణ్య శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 12 టాస్క్ కేంద్రాలు ఉన్నాయని, 750 పైగా విద్యా సంస్థలతో సమన్వయం చేసుకుంటూ ఇప్పటివరకు 18,000 మంది ఫ్యాకల్టీ 9 లక్షల పైగా యువతకు టాస్క్ ద్వారా శిక్షణ అందించామని, 110 పైగా కోర్సులకు శిక్షణ అందిస్తామని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా యువతకు శిక్షణ అందించడంతోపాటు ప్రత్యేక ఉపాధి డ్రైవ్ లు, వినూత్న ఆలోచనలకు తోడ్పాటు అందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలను సైతం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టాస్క్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ ఏ.గంగా ప్రసాద్, మునిసిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నడికూడ మండల వ్యాప్తంగా అభివృద్ధి పనుల ప్రారంభం

**- ప్రతి గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తాం..**

**- గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..**

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్..**







**నడికూడ, మార్చి16 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలోని గ్రామాలలో తాగునీటి సమస్య ఉన్నందున పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి,చొరవతో నడికూడ మండలానికి 48.40 వేల రూపాయలు కేటాహించడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.గ్రామాల వారీగా నిధులు కేటాయింపులు .. ప్రారంభోత్సవాలు కౌకొండ గ్రామంలో మంచినీరు బావి నుంచి మిషన్ భగీరథ ట్యాంక్ వరకు కొత్త పైప్ లైన్ సౌకర్యాలకు 3.40లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించారు.గొల్లపల్లి చౌటుపర్తి గ్రామాలలో : 5.80లక్షల రూపాయల నిధులతో నడికూడ (గొల్లపల్లి )గ్రామానికి మంచి నీటి కొత్త పైపులైన్ నిర్మాణం పనులను ప్రారంభించారు. అనంతరంరామకృష్ణాపురం గ్రామంలో:4.90 లక్షలా నిధులతో మిషన్ భగీరథ ట్యాంక్ నుంచి ఎరుకుల కుమారస్వామి వారి ఇంటి వరకు మరియు గ్రామం లో పలు వార్డులలో మంచినీటి సౌకర్యం కై కొత్త పైప్ లైన్ నిర్మాణం పనులను ప్రారంభించారు.తదనంతరం నార్లాపూర్ గ్రామంలో: 1.50 రూపాయలతో మంచి నీళ్ల బావి నుంచి మిషన్ భగీరథ ట్యాంకు వరకు కొత్త లైన్ కొరకు పనులు ప్రారంభించారు. వరికోల్ గ్రామంలో 4.90లక్షల రూపాయలతో గ్రామ పంచాయతీ నుంచి ఇందిరామ్మా కాలనీ వరకు కొత్త పైప్ లైన్ కొరకై అభివృద్ధి పనులను ప్రారంభించారు. పులిగిల్ల గ్రామంలో మంచినీరు బావి నుంచి మిషన్ భగీరథ ట్యాంక్ వరకు కొత్త పైప్ లైన్ సౌకర్యాలకు 2 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. చర్లపల్లి గ్రామంలో : సుమారుగా 13.50లక్షల నిధులు మంజూరు కాగా చర్లపల్లి గ్రామంలో బిసీ,ముదిరాజ్, ఎస్సి కాలనీలో మంచి నీటి సౌకర్యార్థం కొరకు కొత్త పైప్ లైన్ కొరకై పనులను ప్రారంభించారు. కంటాత్మకూర్ గ్రామంలో 4.90లక్షలు రూపాయలు విడుదల కాగా అందులో నుంచి మొదట గ్రామం లో ప్రజలకు ఎలాంటి మంచి నీటి కొరత ఉండకుండా నల్లాల బావి నుంచి పాత ట్యాంక్ వరకు పైపు లైన్ మరమ్మతుల కొరకుపనులు ప్రారంభించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నడికూడ మండలంలో ఇప్పటివరకు దాదాపుగా 48లక్షల 40వేల వరకు పనులను ప్రారంభించామన్నారు,ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే ప్రజలు తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేలా చేస్తాము అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మార్క్ పాలన చూపిస్తూ ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తూ అలాగే వారు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద ప్రతి నియోజకవర్గానికి ఇచ్చిన నిధులను పరకాల నియోజవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సద్వినియోగం చేసుకుంటూ ప్రజలకు ప్రతి రూపాయి లబ్ధి చేకూర్చే విధంగా చేస్తున్నాము అన్నారు గత ప్రభుత్వం ఏమీ చేయకపోగా ప్రజల ను నిలువు దోపిడీ చేసి కాంగ్రెస్ పార్టీ అధికార%శీ%లోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలు అమలుచేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభత్వంపైనే బురద జల్లడం మంచి పద్ధతి కాదు అన్నారు ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ పార్టీని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలి అని కోరారు మతం పేరుతో వస్తున్న బిజెపిని గత 10 ఏళ్ల పాలనలో అడ్డగోలుగా దోచుకుతిన్న బీఆర్ఎస్ పార్టీ లను బొంద పెట్టాలి అన్నారు.. ఈ ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్లు కాంగ్రెస్ పార్టీ గ్రామాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు యూత్ నాయకులు కార్యకర్తలు మహిళలు గ్రామీణ ప్రజలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్

**- ఎన్నికల కోడ్ పక్కాగా అమలు చేయాలి**

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**







**పెద్దపల్లి జిల్లా, మార్చి 16: (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత ఎన్నికల సంఘం సాధారణ పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని, దీనిని పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి పార్లమెంటు కు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల 2024కు షెడ్యూల్ విడుదల చేసిందని, దేశ వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని అన్నారు. దేశంలో 7 దశలలో పార్లమెంట్ సాధారణ ఎన్నికలు జరుగుతాయని, మన తెలంగాణలో పోలింగ్ నాలగవ దశలో మే 13 వ తారీఖు జరుగుతుందని, కౌంటింగ్ ప్రక్రియ జూన్ 4న ఉంటుందని అన్నారు.ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో తక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎన్నికల కోడ్) అమలులోకి వస్తుందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు,వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు.రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో లను తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు.ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే విధంగా వారి సమాచారాన్ని ముందస్తుగా సేకరించాలని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది వివరాలు పక్కాగా నమోదు చేయాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల జారీలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో అక్రమ నగదు, మద్యం ఇతర ప్రలోభాలకు ఓటర్లు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, జిల్లాలలో అవసరమైన మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలని, ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు ఎవరు ఎన్నికల దృష్ట్యా తీసుకోని వెళ్ళవద్దని అన్నారు. ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, సదరు జప్తు పై ఎక్కడ ఆపిల్ చేయాలో ఆ వివరాలు రశీదులో నమోదు చేయాలని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటన లకు అనుమతి వెంటనే అందించే విధంగా ఎంసిఎంసి పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా సామాజిక మాధ్యమాలలో ఎన్నికల యంత్రాంగంపై అపోహలు సృష్టించేలా వచ్చే ఫేక్ న్యూస్ లను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేసి ఖండించాలని అన్నారు. ఎన్నికల యంత్రాంగంపై నమ్మకం కోల్పోయే విధంగా అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ సమీకృత జిల్లా కలెక్టరేట్లో ఎన్నికల నిర్వహణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అందులో అవసరమైన మేర సిబ్బంది, వసతులు కల్పించాలని అన్నారు. అనుభవజ్ఞులైన అధికా రులతో కూడిన ఒక ప్రత్యేక బృందం ఏర్పాటు చేయాలన్నారు.ఈ వీడియో సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారీ హనుమా నాయక్, కలెక్టరేట్ ఏ. ఓ. శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీకి పాల్పడ్డ కల్వకుంట్ల కుటుంబ సభ్యులను కఠినంగా శిక్షించాలి

**- కాంగ్రెస్ వరంగల్ జిల్లా నాయకుడు సాయిలి ప్రభాకర్**

**గీసుగొండ,మార్చి16(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సెంటిమెంటుతో వచ్చిన అధికారాన్ని అడ్డం పెట్టుకొని కల్వకుంట్ల కుటుంబ సభ్యులు వారి బంధుమిత్ర బృందం రాష్ట్రంలోని అన్ని రకాల వనరులను, ఖనిజాలను,రాష్ట్ర బడ్జెట్ ను, లక్షల కోట్ల రూపాయలను దోచుకున్నారు. ఇటీవల బయటపడ్డ అనేక ఉదంతాలు తెలియచేస్తున్నాయి.ప్రతి రంగంలో, ప్రతి వ్యవస్థలో దోపిడి జరిగిందని ఇటీవల శ్వేత పత్రాలు విచారణ నివేదికలు వార్త కథనాలు బయటపడ్డాయి.దేశంలోనే తెలంగాణ మహిళలు జీవించే విశిష్టమైన వర్గం కానీ దురదృష్టకరమైన విషయం బ్యూటీ పార్లర్ నడిపి జీవనం గడిపిన చరిత్ర గల కల్వకుంట్ల కవిత మాజీ ముఖ్యమంత్రి బిడ్డ తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో అనేక అవకతవకలలో పాలుపంచుకొని వేలాది ఎకరాల భూములను సొంతం చేసుకున్న విషయం కూడా వార్తా కథనాలు వచ్చినాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ను భ్రష్టు పట్టించారు



సింగరేణి బొగ్గు గనుల వ్యవహారంలో అనేక వేల ఉద్యోగాలు అమ్ముకున్న ఉదాంతం కూడా న్యాయ విచారణ చేస్తే బయట పడుతుందని వార్తలు వెలువడ్డాయి. అంతటితో ఆగకుండా సారా వ్యాపారంలో చొరబడి ఢిల్లీ లిక్కర్ మాఫియా లో కుంభకోణాల్లో కీలక పాత్ర పోషించి అడ్డంగా దొరికి చట్టపరంగా అరెస్టు కావడం ప్రజలు సాధారణ విషయంగా పరిగణించాలి. సాధారణ పౌరులు ఏ చిన్న పొరపాటు చేసినా చేయకున్నా కల్వకుంట్ల పాలనలో చిత్రహింసలకు గురి చేయడం నెలల తరబడి బెయిల్ రాకుండా అరెస్టు చేసి ఉంచడం మనం పత్రికల్లో చూసాం రాక్షస పాలన కొనసాగించిన బారాసా పార్టీ నాయకులకు కల్వకుంట్ల కవిత అరెస్టు కావడం జీర్ణించుకోలేక ఇంకా రోడ్ల పై పడి రాస్తా రోకో చేయడం ప్రజలు నవ్వుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన విషయం అందరికీ తెలిసినదే, తెలంగాణ ప్రజలు, ఉద్యమకారులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, యువకులు, విద్యార్థులు,ప్రజాస్వామ్యమిక వాదులు కవిత అరెస్టు గురించిన రాస్తారోకో లను అరాచకాలను ప్రజలు అందరు కూడా ఖండించాలి వ్యతిరేకించాలి తప్పు చేసిన కల్వకుంట్ల కుటుంబ సభ్యులను కఠినంగా శిక్షించాలనీ కాంగ్రెస్ వరంగల్ జిల్లా నాయకుడు సాయిలి. ప్రభాకర్ డిమాండ్ చేశారు.

---

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలి

**- ఎంపీపీ కందగట్ల కళావతినరహరి,**
**పశు వైద్యాధికారి డాక్టర్ వల్లే రాజు**

**సంగెం, మార్చి 16, (పిసిడబ్ల్యూ న్యూస్):** పశువులకు గాలికుంటు నివారణ వ్యాధి టీకాలు తప్పనిసరిగా వేయించాలని ఎంపీపీ కందగట్ల కళావతి, పశు వైద్యాధికారి డాక్టర్ వల్లే రాజు అన్నారు. సంగెం మండల కేంద్రంలో,కుంటపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు నివారణ వ్యాధి టీకాలను పశు వైద్యాధికారి డాక్టర్ వల్లే రాజుతో కలిసి ఎంపీపీ కందగట్ల కళావతి శనివారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పశువులలో గాలికుంటు వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాడి ఆ రైతులకు సూచించారు.



వాతావరణం లో మార్పుల వల్ల పశువులకు వివిధ రకాల వ్యాధులు సంభవిస్తాయని వాటి నివారణ కోసం టీకాలు తప్పనిసరిగా వేయించాలని పశువులకు పశుకాపరులకు సూచించారు. పశువుల తో పాటు పెంపుడు జంతువులకు కూడా టీకాలు వేయిస్తే వాటి నుండి మనుషులకు రుగ్మతలు రాకుండా ఉండేందుకు వీలుంటుంది అన్నారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకొని పశు వైద్యులకు, పశుపోషకులకు కొన్ని సూచనలు అందజేశారు. అనంతరం పశువైద్యాధికారి డాక్టర్ రాజు మాట్లాడుతూ రైతు తమ పశువులకు టీకాలు సకలంలో వేయించి పశుసంపదను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంగెం ఎంపీటీసీ మల్లయ్య, కందగట్ల నరహరి, పురం శీను, సెక్రటరీస్ రవీందర్, వహీద్ హమ్మద్, కోదూరి సదయ్య, పులి సాంబయ్య, భోగి కమలాకర్, రైతులు పాల్గొన్నారు.

---

# భద్రకాళి దేవాలయంలో రూ. 30 కోట్ల నిధులతో మాడ వీధుల నిర్మాణ పనులకు శంకుస్థాపన

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లాలోని భద్రకాళి దేవాలయంలో మాడవీధుల నిర్మాణంతో భద్రమ్మ గుట్టకు గిరి ప్రదక్షణ, అమ్మవారికి వాహన సేవలు బ్రహ్మోత్సవాల్లో జరిగే ఇతర సేవలు ఘనంగా నిర్వహించుకోవచ్చునని వరంగల్ శ్రీ భద్రకాళి దేవాలయా అర్చకులు శేషు తెలిపారు. కాకతీయ ఇలవేల్పు శ్రీ భద్రకాళి అమ్మవారి మాడ వీధుల నిర్మాణానికి కుడా పి.ఓ అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు, అధికారులతో పాటు దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా భద్రకాళి దేవాలయా అర్చకులు శేషు, ఆలయ ఈఓ భారతి, కాంట్రాక్టర్ మంద అశోక్ మాట్లాడుతూ.. గణపతి పూజ, పుణ్యాహవాచనం, వాస్తు మండల ఆరాధన జరిపి ఖాతపూజనం చేసిన పిమ్మట శిలాన్యాసం జరిపి పని ప్రారంభించారు. గత మూడు రోజుల క్రితం వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చొరవతో హైదరాబాదు సచివాలయంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, దేవాదాయ శాఖ కమీషనర్, పలు శాఖల ముఖ్యకార్యదర్శులతో సమావేశం




ఏర్పాటు చేయబడిన మేరకు మాఢవీధుల నిర్మాణానికి ఉన్న చిక్కులు అన్నీ తొలగిపోయాయి. వెంటనే పని ప్రారంభించవలసినదిగా కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుడా అధికారులను ఆదేశించారు. ఆ క్రమంలో ఈ రోజు పని ప్రారంభం జరిగింది. వాస్తవంగా మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా ఈ మాఢవీధుల పని ప్రారంభించవలసియుండగా, ఎలక్షన్ నోటిఫికేషన్ వస్తే పని ప్రారంభానికి ఆలస్యం అవుతుందన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అధికారులనే పని ప్రారంభించవలసినదిగా మంత్రి కొండా సురేఖ, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుడా అధికారులను, భద్రకాళీ ఆలయ అధికారులను ఆదేశించిన మేరకు శనివారం అధికారులచే శిలాన్యాసం జరుపబడి పని ప్రారంభించబడినది. ఈ కార్యక్రమం ప్రారంభించినందుకు వరంగల్ నగర భక్తులు, పలు ధార్మిక సంఘాల నాయకులు, నగర ప్రముఖులు ఎం.ఎల్.ఏ రాజేందర్ రెడ్డికి కృతజ్ఞతలు చెబుతూ ఫోన్లలో తమ హర్షాతిరేఖములను తెలియజేస్తున్నారు. కాంట్రాక్టర్ మంద అశోక్ మొట్టమొదటి ట్రాక్టర్ మట్టితో తోయను నింపుతుండగా వేలాదిగా ఆలయానికి విచ్చేసిన భక్తుల జయజయధ్వానాలు మిన్నుముట్టాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాగానే మాడ వీధుల నిర్మాణం చేపట్టడానికి నిధులు మంజూరు చేయడం హర్షనీయమని, రూ.30 కోట్ల రూపాయలతో భద్రమ్మ గుట్ట చుట్టూ మాడ వీధులు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉద్యోగులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

---

# పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**- పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి జిల్లా, మార్చి 16 (పీసీడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దపల్లి నియజకవర్గ వ్యాప్తంగా నమోదు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 59 మంది లబ్ధిదారులకు 13 లక్షల 68వేల 500 రూపాయల ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో పంపిణి చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు ఆపత్కాలంలో సిఎం రిలీఫ్ ఫండ్ వరంలా మారిందని, ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పిస్తుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి పేదల ఆరోగ్య పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారని తెలిపారు.పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నమోదు చేసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇంకా కొన్ని చెక్కులు రావాల్సి ఉంది అని అందరికి అందించేల కృషి చేస్తానని తెలిపారు.అనంతరం ఓదెల మండల కేంద్రంలోని రైతు వేదికలో ఓదెల మండలంలోని చెందిన వివిధ గ్రామాలకు చెందిన 37 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ 37 లక్షల 4వేల 292 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

---

# గిరిజనులకు ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్

**- ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు -రామచంద్రనాయక్ శుభాకాంక్షలు తెలిపిన**

**- మరిపెడ మండలం కాంగ్రెస్ యువజన నాయకులు విజయ్ నాయక్**

**మరిపెడ, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే 16 కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది.గిరిజనులకు ప్రత్యేక కార్పొరేషన్ సేవాలాల్ మహారాజ్ లంబాడా కార్పొరేషన్ ఏర్పాటు చేసిన సందర్భంగా మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గిరిజన నాయకులు డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్ ను కలిసి సన్మానించి పుష్పగుచ్చం, సేవాలాల్ మహారాజ్ చిత్రపటం అందచేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. సేవాలాల్ మహారాజ్ లంబాడా కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి వార్యులు రేవంత్ రెడ్డి కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన కార్యకర్తలు జరుపుల విజయ్ నాయక్, సుధాకర్ నాయక్, దరంసోత్ రామకృష్ణ నాయక్, సురేష్ నాయక్, రవి నాయక్, వీరన్న నాయక్, నరేష్ నాయక్, భోజ్య నాయక్, ప్రవీణ్ , రాజశేఖర్, శ్రీను నాయక్, పవన్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



---

# రెండు నూతన కోర్టులను ప్రారంభించిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి






**హనుమకొండ ప్రతినిధి, మార్చి 16 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్, హనుమకొండజిల్లా కోర్టు ప్రాంగణంలో నూతనంగా స్పెషల్ కోర్ట్ ఫర్ ఎస్.పి.ఈ. అండ్ ఎ.సి.బి. కేసెస్–కం – 3వ అడిషనల్ డిస్టిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ వరంగల్, సెకండ్ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ –కం–సెకండ్ అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ– హనుమకొండ ఈ–సేవ కేంద్రం డిజిటైజేషన్ వింగ్ లను శనివారం తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే లాంఛనంగా ప్రారంభించారు. ఈ నూతన కోర్టులు, ఈ–సేవా కేంద్రం, డిజిటైజేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు టి.వినోద్ కుమార్, కె.లక్ష్మణ్ ( అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్, వరంగల్, హనుమకొండ) నామవరపు రాజేశ్వరరావు తదితర హైకోర్టు న్యాయమూర్తులు, వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే రాధాదేవి, హనుమ కొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.కృష్ణమూర్తి, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్ మెంబర్లు బైరపాక.జయాకర్, దుస్స.జనార్ధన్, వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయవాద సంఘం అధ్యక్షులు ఈ.ఆనంద్ మోహన్ వై శ్యాంసుందర్ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.ఎన్ఐటీ వద్ద ఘన స్వాగతం హనుమకొండలోని జిల్లా కోర్టుల సముదాయంలో కోర్టుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే, హైకోర్టు న్యాయమూర్తులు వరంగల్ ఎన్ఐటి కి చేరుకోగా వరంగల్ హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు కే.రాధాదేవి, ఎం.కృష్ణమూర్తి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా, ఇతర న్యాయమూర్తులు పూల మొక్కలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఎన్ఐటి నుండి హనుమకొండ కోర్టుల సముదాయానికి చేరుకోగా పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. వేద పండితులు, న్యాయమూర్తులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ జిల్లా కోర్టుల సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. డిజిటైజేషన్ ప్రారంభించుకోవడం తెలంగాణలో ఇదే ప్రథమమని అన్నారు. ఇక్కడే దీనిని పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించుకున్నట్లు తెలిపారు. ఈ– సేవా కేంద్రాల సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హనుమకొండ వరంగల్ జిల్లాల బార్ అసోసియేషన్ ప్రతినిధులు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వినోద్ కుమార్, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ రాజేశ్వర్ రావు లను ఘనంగా సన్మానించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులను న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు బుజ్జిబాబు, మల్లికార్జున్, తదితరులు సత్కరించారు.

# రైతాంగానికి రైతు బంధు నిధులు విడుదల చేయాలి

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**

**మరిపెడ,మార్చి 16(పిసిడబ్ల్యూ న్యూస్):** రబి సీజన్ ప్రారంభమై నేటికీ మూడు నెలలు కావస్తున్న రైతుబంధు విడుదల చేయడం లో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని వెంటనే నిధులు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.మరిపెడ మండల కేంద్రంలో జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ రబి సీజన్లో పెట్టుబడులు లేక రైతులు తీవ్ర ఇబ్బందుల్లోపడుతున్నారని ,బ్యాంకర్లు కొత్త అప్పులు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారని కొత్త అప్పులు ఇచ్చే విధంగా, రైతు బంధు నిధులు వెంటనే విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.వేసవికాలం ప్రారంభమైన సందర్భంగా త్రాగునీటి ఎద్దడి రాకుండా గ్రామాలలో ప్రత్యేక నిధులు కేటాయించి ప్రజలకు త్రాగునీరు అందించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ, అబ్దుల్ రషీద్ ,బానోత్ లింగయ్య, లూనావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

